తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
11 మార్చి 2026
పేజీలు : 12
Follow :

# విచ్చలవిడిగా యూరియా అమ్మకం

- అధికారుల అండదండలతో విచ్చలవిడిగా అమ్మకాలు
- రైతులకు ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకున్న యూరియా ఇవ్వని ఎఫ్‌పిసిఎల్ సంస్థ
- మా సంఘంలో సభ్యత్వం ఉంటేనే యూరియా
- ప్రతి యూరియా బస్తాకు 300 వసూళ్లు



అచ్చంపేట మార్చి 10 జనం సాక్షి :
రాష్ట్రంలో రైతులు యూరియా దొరకగా అవస్థలు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం సూచించిన విధంగా ఆన్లైన్ ద్వారా ఎన్ని బ్యాగులు బుక్ అయితే అన్ని యూరియా బస్తాలు రైతులకు సరఫరా చేయాల్సి ఉంటుంది. కానీ అందుకు విరుద్ధంగా అమ్రాబాద్ మండల కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ ( ఖీజూ ) నాబార్డ్ ఎన్జీవో సంస్థ గత కొంతకాలంగా కొనసాగుతుంది. వారు ఇష్టం వచ్చినట్లుగా రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ ఆన్లైన్లో బుక్ చేసుకున్న అన్ని బస్తాలు ఇవ్వలేం దిక్కున చోట చెప్పుకో అని రైతులను బెదిరిస్తున్నారని రైతులు వాపోయారు. అయితే గత మూడు నెలల క్రితం అమ్రాబాద్ పిఎసిఎస్ లో అక్రమాలు చోటు చేసుకోవడంతో జిల్లా అధికారులు చైర్మన్ ను తొలగిస్తూ వేటు వేసిన విషయం తెలిసిందే. మిగతా12లో



# జీవితంలో ఎంత ఎదిగినా అంతే ఒదిగి ఉండాలి

## రాష్ట్ర మంత్రి వాకిటి

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి10(జనం సాక్షి):జీవితంలో ఎంత ఎదిగినా అంతే ఒదిగి ఉండాలనీ రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమా భివృద్ధి, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ మంత్రి మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం దామరగిద్ద ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యురాలు పి. విజయలక్ష్మి నారాయణ పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని విజయలక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ మనకు విద్య నేర్పిన గురువులకు ఘనంగా వీడ్కో లు పలికే సంస్కృతీ మనద న్నారు. ప్రతీ ఒక్కరు తల్లిదం డ్రులతో సమానంగా గురు వులను గౌరవించాలన్నారు. విద్యార్థులను సమాజంలో అత్యున్నత స్థానంలో ఉండే లా తీర్చి దిద్దేది ఒక్క గురువు తోనే సాధ్యమని తెలిపారు. తరగతి గదిలో టీచర్లు పాఠా లు చెప్తున్నప్పుడు శ్రద్ధగా వింటే మీరు ఉత్తమ విద్యార్థు లుగా రాణించగలుగుతారని హితబోధ చేశారు.విద్యార్థు లకు చదువుతో పాటు క్రమ శిక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు.మేము ఏదైనా సాధించగల్గుతామన్న సంక ల్పం విద్యార్థులకు ఉండాల న్నారు. రాబోయే రోజుల్లో పోటీ ప్రపంచం లో ఎదుర య్యే సవాళ్ళను అధిగమించే శక్తి విద్యార్థులకు రావాలని మంత్రి ఉద్ఘాటించారు. సమయం చాలా విలువైందని, ఆ సమయాన్ని మనం ఎంత చక్కగా ఉపయోగించుకుంటే అంత జీవితంలో పైకి మిగతా12లో

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య - ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




సంగారెడ్డి, టౌన్ మార్చి 10 (జనం సాక్షి) మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించగలరన్నారు. ఒకప్పుడు కంటే ఇప్పుడు పబ్లిక్ సర్వీసుల్లో మిగతా8లో

# పాము కాటుతో పాడి ఆవు మృతి

కోహెడ మార్చి 10:(జనంసాక్షి): మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన బానోత్ సురేష్ అనే రైతుకు చెందిన పాడి ఆవు పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పో యిందని అన్నాడు. బాధిత పాడి రైతు తెలి పిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే సోమవారం రాత్రి తన వ్యవసాయ పొలం వద్ద ఆవు ను కట్టేసి ఇంటికి వెళ్ళిపోయాడు. తిరిగి మంగళవారం ఉదయం వెళ్లి చూసే సరికి ఆవు మృతి చెందినదని రైతు తెలిపాడు. సుమారు 70 వేల రూపాయల విలువైన పాడి ఆవు చనిపోవడంతో ఆ రైతు బోరున విలపించాడు. తన జీవనోపాధిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశాడు. పాముకాటుతో నష్టపోయిన పేద రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# ప్రజా పాలనలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల నడిగడ్డ,మార్చి 10 (జనం సాక్షి); ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు దిగ్విజయంగా నిర్వహించేందుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో కీలకమైనదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 12వ తేదీన స్థానిక సంస్థల, ఇతర ప్రజాప్రతినిధులతో నిర్వహించు శిక్షణ కార్యక్రమంపై మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు పాలనపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగేందుకు 99 రోజుల ఈ కార్యక్రమం మిగతా6లో

# ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేయాలి

**టిజి ఐ ఐ సి కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి - జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తో సమీక్ష సమావేశం**



సంగారెడ్డి టౌన్ మార్చు 10 (జనం సాక్షి)
సంగారెడ్డి నియోజకవర్గం లోని ప్రభుత్వ గర్ల్స్ ,బాయ్స్ హాస్టళ్లు, హై స్కూల్ లు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీల లో బాత్ రూమ్ లు, అదనపు గదులు, స్వంత భవనాలు, మంచి నీటి వసతుల కల్పన కోసం కలెక్టర్ ప్రావీణ్య, నిర్మల, జగ్గారెడ్డి రివ్యూ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఏప్రిల్ 10 వ తేదీ లోపల హాస్టల్ లు, స్కూల్స్, కళాశాలలో అవసరమైన వసతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రావీణ్య ప్రభుత్వ విద్యా సంస్థల్లో వసతుల కల్పన కోసం 60 శాతం పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో పాటు 40 శాతం నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తీసుకువస్తామని తెలిపిన జగ్గారెడ్డి, నిర్మల కలెక్టర్ రివ్యూ సమావేశం లో పాల్గొన్న సిపిఓ, బిసి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు, అన్ని జూనియర్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ సమావేశంలో పాల్గొన్న కూన సంతోష్, మున్సిపల్ చైర్మన్ వనిత, వైస్ చైర్మన్ షఫీ, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లె సత్యనారాయణ, వైస్ చైర్మన్ చిరు, యోజకవర్గ ఇంచార్జి ఆంజనేయులు, సిడిసి చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిద్రు ప్పా రఘు గౌడ్, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా రెడ్డి, పార్టీ అధ్యక్షు లు జార్జ్, సిద్దన్న, బుచ్చి రాములు, మోతి, కంది సర్పంచ్ శ్రీరామ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నంగునూరు మార్చ్ 10 (జనం సాక్షి) : నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో మంగళవారం రోజు యూనియన్ సభ్యుల సమావేశం నిర్వహించి ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులుగా మోత్కు కనుక స్వామి, ఉపాధ్యక్షులుగా మల్యాల బాలకిషన్, క్యాషియర్ గా పుట్ట నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా పుట్ట శ్రీ దాస్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించండి : అదెల్లి రవీందర్



సంగారెడ్డి, మార్చు 10( జనం సాక్షి) : బీరంగూడ గ్రామ అభివృద్ధి కి సంపూర్ణ సహకారం అందించాలని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్, కార్యవర్గ సభ్యులు అమీనాపూర్ తహసీల్దార్ కు కోరారు. మంగళవారం బీరం గూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యు లు తహసీల్దార్‌ను కలిసి శాలువాతో సన్మానించి పూలగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా తహసీల్దార్‌తో కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. బీరంగూడ గ్రామాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేసేందుకు తమ పరిధిలో సంపూర్ణ సహకారాన్ని అందించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి సహకరిం చాలని కోరారు. తహసీల్దార్ సానుకూలంగా స్పందించి గ్రామ అభివృద్ధి కోసం సహకారం అందిస్తామని తెలిపినట్లు చెప్పారు. ఉపాధ్యక్షులు పిర్యపతి, సత్యనారాయణ, నక్కల కిష్టయ్య ,ప్రధాన కార్యదర్శి గుట్టమీది చిన్నవీరేశం, కార్యదర్శి బంటు రమేష్, దండు జ్ఞానేశ్వర్, కోశాధికారి బంటుశివ, కార్యవర్గ సభ్యులు బంటు ప్రవీణ్, సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పిచ్చి మొక్కల తొలగింపు

చిన్న శంకరం పేట మార్చి 10 ( జనం సాక్షి)
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కామారం తండా మురికి కాలువలను పరిసర ప్రాంతాలలో క్లీన్ చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్, పంచాయతీ సెక్రటరీ స్వర్ణలత, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.





## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**మండల పశువైద్య అధికారి వినోద్**

చిలప్ చేడ్,10 మార్చి జనంసాక్షి : మండలంలోని చిట్కూల్ గ్రామంలోని పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమని జిల్లా పశువైద్యాధికారి డా.ఎస్ వెంకటయ్య చిట్కూల్ సర్పంచ్ రాములు ఉప సర్పంచ్ అఖిల్ పంచాయతీ సెక్రటరీ తిరుపతి ఆధ్వర్యంలో ప్రారంభించటం జరిగింది. పశు పోషకులకు మీ పశు వైద్య మరియు పశు సంవర్థక శాఖ వారి విజ్ఞప్తి ఈ మార్చి నెల 10 నుండి ఏప్రిల్ నెల 9 వరకు గేదెలు మరియు పశువులలో ఉచితంగా గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలను ఇవ్వడం జరుగుతుంది. పశు వైద్య సిబ్బంది ముందుగా నిర్ణయించిన తేదీల వారిగా గ్రామాలకు వచ్చి ఉచితంగా టీకాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం ఉచిత గాలికుంటువ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం వ్యాధి లక్షణాలు కాళ్ళలో పుండ్లు ఏర్పడి నడవలేకపోవడం ఎడమ వైపు చిత్రం కింద నోటిలో పుండ్లు ఏర్పడి మేత మేయలేకపోవడం కుడి వైపు చిత్రం కింద ముఖ్య సమాచారం ఈ వ్యాధి వలన తీవ్రమైన జ్వరం, పాడి పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గడం, పునరుత్పత్తి సామర్థ్యం మరియు పని సామర్థ్యం తగ్గడం వల్ల రైతుకు అపారమైన ఆర్థిక నష్టం కలుగుతుంది. 3 నెలలు పైబడిన అన్ని గోజాతి మరియు గేదెజాతి పశువులకు ఈ టీకాలు వేయించండి. ఈ టీకాలు చూడి పశువులకు కూడా సురక్షితమైనవి. టీకాలు వేసిన ప్రతి పశువుకు గుర్తింపు చెవిపోగు వేసి వాటి వివరాలు, పశుపోషకుల వివరాలు భారత్ పశుదన్ యాప్ లో నమోదు చేయించండి. రైతులు, పశు పోషకులు అందరూ తప్పక మీ పశువులన్నింటికీ టీకాలు ఇప్పించుకుని మీ విలువైన పశుసంపదను గాలికుంటు వ్యాధి నుండి రక్షించుకోగలరు. ఈ కార్యక్రమం లో మండల డాక్టర్ వినోద్ కుమార్, సిబ్బంది గట్టయ్య, యాదయ్య, నరసింలూ, సతీష్ పాల్గొన్నారు.




## ఘనంగా సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి



సంగారెడ్డి టౌన్ మార్చి 10 (జనం సాక్షి )
మహనీయురాలు సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి లోని జిల్లా విద్యుత్తు కార్యాలయం ఎదుట మంగళవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో మహనీయురాలు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ మాట్లాడుతూ మహనీయురాలు సావిత్రిబాయి పూలే సమాజం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయురాలని విద్య తోనే సమాజంలో మారుతుందని అనేక అవమానాలు ఎదుర్కొని తన భర్త జ్యోతిబాపూలే తో కలిసి బాలికలు చదువుకోవడానికి అవకాశం లేని రోజుల్లో 1848లో పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి అనేకమందికి విద్యను అందించారని అనేక పాఠశాలలు నెలకొల్పారని కుల వ్యవస్థ నిర్మూలన కోసం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడినారని కానీ ప్రస్తుతం దేశంలో డబ్బున్న వారికే విద్య అనే పరిస్థితి ఉందని పేదలు ఉన్నత విద్యను అభ్యసించే పరిస్థితులు ప్రస్తుతం లేవని ఇంకా కుల వివక్ష అంటరానితనం అసమానతలు కొనసాగుతున్నాయని వీటికి వ్యతిరేకంగా పోరాటమే మహనీయురాలు సావిత్రిబాయి పూలే కు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఆ మహనీయురాలి ఆశయ సాధన కోసం కుల వివక్షకు వ్యతిరేకంగా అందరికీ విద్య కోసం అసమానతలు లేని సమాజం కోసం పోరాడుదాం అని అన్నారు.
ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్ శివకుమార్ ప్రజాసంఘాల జిల్లా నాయకులు రేవంత్ కుమార్ ప్రవీణ్ కుమార్ దత్తు బి కుమార్ సురేష్ శ్రీనివాస్ మల్లేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అభయాంజనేయ స్వామి 11వ వార్షికోత్సవం

రామచంద్రాపురం, మార్చి 10(జనం సాక్షి)
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో 11వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్ ఆలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆదర్శ్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ నరసింహారెడ్డి, చైర్మన్ విక్రమ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి, రాజేశం, కృష్ణమూర్తి, వి.ఆర్.ఎల్.ఎన్ మూర్తి, అశోక్ సింగ్, శ్రీలత, కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి

## శెట్టిపల్లి సత్తిరెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శులకు సభ్యులు

కొమురవెల్లి (జనం సాక్షి)మార్చ్ 10: కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని మంగళవారం రోజున కొమురవెల్లి పోలీస్ బొమ్మ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ సిపిఎం కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సత్తిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోడీ అమెరికా అధ్యక్షునికి చేతిలో కీలుబొమ్మలాగా మారి యుద్ధాలను ప్రోత్సహిస్తూ చమురూ స్థావురాలపై దాడులు చేస్తూ అనేకమైనటువంటి స్కూల్ ల పైన బాంబులు దాడులు చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్న మోడీ మాత్రం నోరు మెదపడం లేదు గ్యాస్ ధరను పెంచుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ ధరలు విపరీతంగా పెంచుతూ ప్రజల నడ్డి విడుస్తూ ఉన్నారు అని అన్నారు .

అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం అంటే కేంద్ర ప్రభుత్వం మహిళలకు అనేకమైన రాయితీలు లేక బహుమతులు ఇస్తారని అనుకుంటే మహిళలపై పెద్ద గుదిబండ వేయడం



ఏమిటి అని అన్నారు.

దీనితోపాటు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి కాబట్టి దేశంలోనికేంద్ర ప్రభుత్వం ఈ విధానాలు మార్చుకోకపోతే భవిష్యత్తులో మనుగడ సాగించలేదని పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు లేకపోతే రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తాడూరు రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి అత్తిని శారద మండల నాయకులు తేలు ఇస్తారి సార్ల యాదయ్య కానుగుల రాజు తాడూరి నరేష్ ఆరుట్ల రవీందర్ తాడూరి భరత్ కుమార్ ప్రవీణ్ కర్రోళ్ల లెనిన్ బాబు నరెడ్ల నరసవ్వ ఆరుట్ల దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



# వార్డు సమస్యల పరిష్కారానికి కృషి

## 18వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్

సదాశివపేట మార్చి 10(జనం సాక్షి) : వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని 18వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్ మున్సిపల్ అధికారులను కోరారు.మంగళవారం అధికారులతో కలిసి తిరుగు తూ వార్డులో రోడ్లు, డ్రైనేజీ, చెత్త నిర్వహణ, తాగునీటి వంటి సమస్యలను మున్సిపల్ ఏఈ రాజేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ గౌడ్,అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే చర్యలు తీసుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అధికారులు సమస్యలను పరిశీలించి త్వరలోనే పరిష్కరించేందుకు హామీ ఇచ్చారన్నారు. వార్డు అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.



# మహిళలు పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

## టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

సంగారెడ్డి టౌన్ మార్చి 10 (జనం సాక్షి)

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే మహిళలు ప్రతి రంగంలో అద్భుతాలు సృష్టించగలరని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి అన్నారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల యూనియన్ (టీఎన్జీవోస్) ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని ముందుకు సాగాలని సూచించారు. మహిళలు ఏ రంగంలో ఉన్నా తమ బాధ్యతలను మరువకుండా అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఎదగాలని ఆమె అన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం, క్యాంటీన్ల నిర్వహణ, యూనిఫామ్ లు కుట్టే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించడం వంటి పలు చర్యలను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. వచ్చిన అన్ని అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా మరింత ఎదగాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ, మహిళలు సహనం, పట్టుదలకు ప్రతిరూపాలని అన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని తెలిపారు. కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ విధులను సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మహిళా ఉద్యోగులకు సూచించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల కోసం నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి విజయలక్ష్మి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, కార్యదర్శి రవి, కోశాధికారి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, రాష్ట్ర మహిళా కార్యదర్శి నిర్మలా రాజకుమారి, హెచ్‌డబ్ల్యుఓ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, పంచాయితీ కార్యదర్శుల రాష్ట్ర అధ్యక్షులు బలరాం, సుధామణి, లక్ష్మి, సుధారాణి, వెంకటేశం, యాదవ్ రెడ్డి, షరీఫ్, జగన్, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచుల సమీక్ష సమావేశం



చిలప్ చేడ్,10మార్చి జనంసాక్షి :మండలంలోని నూతనంగా గెలుపొందిన ఆయా గ్రామాల సర్పంచులకు మంగళవారంసమీక్ష సమావేశం మండలంలోని ఎంపీడీవో ప్రశాంత్ ఆధ్వర్యంలో శిలాంపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేశారు. ఈ యొక్క సమీక్ష సమావేశానికి పలు గ్రామాల సర్పంచులు పరిచయాలు ఏర్పాటు చేసుకుని, గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రం చిలప్ చేడ్ లో విద్యుత్ థర్డ్ వైర్ సమస్య ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని విద్యుత్ అధికారులు దృష్టికి చిలప్ చేడ్ సర్పంచు అనిల్ తీసుకురావగా వెంటనే సమస్యను పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు.

మండలమే ఏర్పడి ఎనిమిది సంవత్సరాలయిపోయినా అద్దె భవనంలోనే కొనసాగుతున్నాయని సర్పంచులు తెలియజేశారు. శిలశీపల్లి సర్పంచ్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మండల కార్యాలయాలకు శిల్లంపల్లిలో ఏర్పాటుకు అధికారులు, మండల ప్రజలు, పలుగ్రామాల సర్పంచులు సహకరిస్తే శిల్లం పల్లి గేటు వద్ద మా గ్రామం తరపున మూడు ఎకరాల భూమిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఫైజాబాద్ గ్రామంలో లూస్ వైర్ సమస్యలు చాలా ఉందని సర్పంచ్ రాములు తెలుపగా విద్యుత్ సమస్యను వెంటనే తీరుస్తామని విద్యుత్ శాఖ ఏఈ రాకేష్ తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో నూతన సర్పంచులకు ఎంపీడీవో ప్రశాంత్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి సర్పంచులకు మెమొరండం అందజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సహదేవ్ ఎంపీడీవో ప్రశాంత్ డిప్యూటీ తాసిల్దార్ సింధుజ ఇన్చార్జి ఎంపీఓ తిరుపతి ఏపీవో శ్యాం కుమార్ మండల మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ గౌడ్ విద్యుత్ ఏఈ రాకేష్ ఎస్ఐ నర్సింలు ఏపీఎం గౌరీ శంకర్ మండల పంచాయతి కార్యదర్సులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీమంత్రి హరీష్ రావును కలిసిన మాజీ జెడ్పిటిసి



మునిపల్లి, మార్చి 10 (జనం సాక్షి) : సంగారెడ్డి జిల్లా మునిపల్లి మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, నాయకులు పైతర సాయి కళ్యాణ్ శాలువాతో సత్కరించి పూల గుచ్చాన్ని అందజేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నుల అందజేత

## - సర్పంచ్ రాజేందర్ రెడ్డి

చిలప్ చెడ్,10మార్చి జనంసాక్షి : మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీవిబీ చిట్కుల్ పదవ తరగతి 225మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, శిలాంపల్లి సర్పంచ్ రాజేందర్ రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా శిలాంపల్లి సర్పంచ్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులు కష్టపడి 10 జిబి సాధించి మండలనికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సోమక్కపేట్ సర్పంచ్ బెస్తదుర్గ చలం, మండల విద్యాధికారి విఠల్,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, దానమూర్తి, తారాసింగ్, రమేష్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## పనులన్నీ పూర్తయ్యాకే గృహ ప్రవేశం చేయాలి

అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 10(జనం సాక్షి): పనులన్నింటినీ పూర్తి చేసి ఇందిరమ్మ గృహప్రవేశ కార్య క్రమాన్ని నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ లు ఫణిందర్ రెడ్డి అన్నారు. మంగళవారం దామరగిద్ద మండలం దామరగిద్ద గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇల్లు 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పనులను అదనపు కలెక్టరు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆచరణ ప్రణాళిక గురించి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు అన్ని పనులు పూర్తిచేసి ప్రారంభా నికి సిద్ధం చేయాలని అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హౌసింగ్ గ్రామపంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం పాదయాత్రి కులకు ఉచిత వైద్య శిబిరం



అయిజ జనం సాక్షి: శ్రీశైలం పాదయాత్ర భక్తులకు అండగా ఐజ మున్సిపాలిటీ కార్తికేశ్వరయ్య మిల్లులో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.? శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనార్థం కాలినడకన వెళ్తున్న శివభక్తుల సౌకర్యార్థం అయిజ మున్సిపాలిటీ ప్రజలు మానవత్వాన్ని చాటుకున్నారు. భక్తుల పాద యాత్రలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని స్థానిక కార్తికేశ్వరయ్య రైస్ మిల్లు ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అయిజ మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ కృష్ణ స్వయంగా ఈ శిబిరంలో పాల్గొని భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పాదయాత్రలో అలసిపోయిన భక్తులకు బీపీ పరీక్షలు చేయడం, కాళ్ల నొప్పులు, నీరసం వంటి సమస్యలకు తక్షణ వైద్య సలహాలు మరియు మందులను పంపిణీ చేశారు. ?రాత్రి సమయాల్లో కూడా భక్తుల రద్దీని బట్టి డాక్టర్ కృష్ణ అందుబాటులో ఉండి సేవలు అందించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### సింగారంలో ప్రగతి ప్రణాళిక

నారాయణపేట మార్చి 10( జనం సాక్షి): మండలం, సింగారం గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ అధ్వర్యంలో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలోని వివిధ వాడల్లో డ్రైనేజీ కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలిగించారు. మురుగునీటి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదని అధికారులు సూచించారు. ఒకటవ వార్డులో డ్రైనేజీ అడుగు భాగం పూర్తిగా ధ్వంసం అయిందని, కొత్తగా బెడ్ వేయాలని అక్కడి వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మప్ప, వార్డు సభ్యుడు మాణిక్యప్ప గౌడ్, యంపిఓ బాలాజీ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మల్కాపూర్‌ను సందర్శించిన శ్రీలంక ప్రజాప్రతినిధుల బృందం





తూప్రాన్ మార్చి 10 (జనం సాక్షి): తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామాన్ని శ్రీలంక దేశానికి చెందిన ప్రజా ప్రతినిధుల బృందం ఎన్ ఐ ఆర్ డి ఆధ్వర్యంలో సందర్శించారు. గత 10 సంవత్సరాలలో గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనులను సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ వారికి వివరించారు. మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, రాక్ గార్డెన్, డంపింగ్ యార్డ్ లను పరిశీలించారు. అంగన్వాడీల పనితీరు, జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వపరంగా అందుతున్న బెనిఫిట్స్ ను నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మల్కాపూర్ అంచలంచెలుగా అభివృద్ధి చెంది మోడల్ విలేజ్ గా మారిన తీరుతెన్నులపై శ్రీలంక ప్రజా ప్రతినిధుల బృందం సంతృప్తి వ్యక్తం చేశారు.

అలాగే తూప్రాన్ మండల పరిషత్ కార్యాలయాన్ని శ్రీలంక ప్రజాప్రతినిధుల బృందం సందర్శించి అధికారుల పనితీరుపై ఆరా తీశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్, ఎన్ ఐ ఆర్ డి ప్రతినిధి ఆశాలత, ఎంపీడీవో సతీష్ ,, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, సత్యం, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి , పాలకవర్గ సభ్యులు పిట్ల వేణు, జిన్న కృష్ణ, రేఖ, మన్నె తిరుపతి, సరిత పరమేష్ గౌడ్ ,ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు,మేకిన్ యువత, అంగన్వాడి టీచర్లు, స్వర్ణలత, లావణ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు

– పశువైద్యఅధికారి రాజేష్ కుమార్



ఉర్కొండ మార్చి 10 (జనం సాక్షి) పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం చేపడుతున్న ఉచిత టీకాల కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. మంగళవారం రోజు మండలంలోని గుడి గాని పల్లి గ్రామంలో పశువైద్య ఊ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు . రైతుల ఆర్థికాభివృద్ధికి పశు సంపద, పశువుల ఆరోగ్యం అత్యంత కీలకమని అన్నారు. పశువులకు టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను ముందుగానే నివారించి, పశు సంపదను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుక్మారెడ్డి పశువైద్య అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ



చిన్నశంకరంపేట:మార్చ్ 10(జనం సాక్షి ) ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం చిన్న శంకరంపేట తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తనిఖీ చేశారు. కార్యా యంలోని తాసిల్దార్ మాలతీని కార్యాలయంలోని పరిపాలన గురించి అడిగి తెలుసుకున్నారు. క్లియరెన్స్, రికార్డ్ గదిలోకి వెళ్లి ఫైళ్లను పలు రికార్డులను పరిశీలించారు. ధరణి కి సంబంధించిన పట్టా మార్పిడి పట్టాలను తదితర ధృవ పథకాలను పరిశీలించారు. ధరణిలో రైతులకు సంబంధించి మార్పు చేర్పులు గురించి తెలుసుకున్నారు. కార్యాలయంలోని గదులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. మండల కేంద్రంలోని మూడో నెంబర్ అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడి టీచర్ రాణి కి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాలతీ, ఆర్ ఐ రాజు, వినయ్, సిబ్బంది ఉన్నారు.



## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ శ్యాంసుందర్‌కు జిల్లా ఆర్యవైశ్య మహా సభ సంపూర్ణ మద్దతు

సంగారెడ్డి టౌన్ మార్చి 10 ( జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న శ్యాంసుందర్ కు సంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సంగారెడ్డిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవికి మీర్దొడ్డి శ్యాంసుందర్ కు జిల్లా నుంచి పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించినట్లు చెప్పారు. ప్రస్తుత అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఎన్నికలు నిర్వహించకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆరవశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న మిర్దొడ్డి శ్యాంసుందర్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పిస్తే ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రస్తుత అధ్యక్షుడు అమరావతి లక్ష్మీనారాయణ 11 సంవత్స రాలుగా ఎన్నికలు నిర్వహించకుండా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్య క్షులు రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు బెజిగం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు జూకంటి లక్ష్మణ్, మునిగాల మాణిక్ ప్రభు , యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు తోపాజీ హరీష్, నాయకులు కొంపల్లి విద్యాసాగర్, కొల్లూరి ప్రకాష్, జూలకంటి బుచ్చిలింగం, జూల కంటి మల్లేశం కొంపల్లి విద్యాసాగర్ పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, ప్రగతి వైపు అడుగులు

**దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**




భూత్పూర్ మార్చి10(జనం సాక్షి ):భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజా ప్రభుత్వం ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు తదితర ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి , ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.....ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ గా 5 దశల్లో 5 ప్రత్యేక కార్యక్రమాలు 99 రోజులు జరుగుతాయని తెలిపారు. ఏప్రిల్2 గ్రామసభలు, గ్రామస్థాయి కార్యక్రమాలు ఏప్రిల్ 16 మండల స్థాయి కార్యక్రమాలు మే 2 నియోజకవర్గస్థాయి కార్యక్రమాలు మే 22 జిల్లాస్థాయి కార్యక్రమాలు జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశుభ్రత ,ఆరోగ్యం, యువత, క్రీడలు విద్య ,పిల్లల భద్రత, డ్రగ్స్ కు అడ్డుకట్ట, రైతు సంక్షేమం, వ్యవసాయం, మహిళలు ,పర్యావరణం వంటి కీలక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ప్రగతి వైపు అడుగులు వేస్తుందని అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కాలనీలు, వీధులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి పౌరుడు కూడా పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# ఇప్ప సారాతో గిరిజనులను కోటీశ్వరులను చేస్తా

**జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



జడ్చర్ల, మార్చి 10 (జనంసాక్షి): మెక్సికోకు చెందిన ప్రఖ్యాత టకీలా పానీయానికి దీటుగా మన అడవుల్లో లభించే ఇప్పపువ్వు సారాను అంతర్జాతీయ మార్కెట్‌కు పరిచయం చేసేందుకు కృషి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్ప సారాతో గిరిజన సోదరులను కోటీశ్వరులను చేయడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్ప సారాను కేవలం ఒక మద్యంగా చూడవద్దని, ఇది గిరిజన కుటుంబాల ఆర్థిక తలరాతను మార్చే ఒక అద్భుతమైన రెవెన్యూ మోడల్ అని వివరించారు. ఇప్పపువ్వు సారాకు 5వేల ఏళ్ల చరిత్ర ఉందని, పురాణాల్లోనూ దీని ప్రస్తావన ఉందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. మెక్సికోలో టకీలా, జపాన్‌లో సేక్, ఫ్రాన్స్‌లో కోనియాక్ పానీయాలకు గ్లోబల్ మార్కెట్‌లో ఎంత క్రేజ్ ఉందో, మన ఇప్ప సారాకు అంతకంటే ఎక్కువ నాణ్యత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది పూర్తి ఆర్గానిక్, మెడిసినల్ బెనిఫిట్స్ (ఔషధ గుణాలు) కలిగిన పానీయం అని పేర్కొన్నారు. ప్రస్తుతం దొరుకుతున్న కల్తీ కెమికల్ మద్యం వల్ల ప్రజలు 60 ఏళ్లకే అనారోగ్యం పాలవుతున్నారని, అదే ఇప్ప సారా తాగిన గత తరం వారు 110 ఏళ్ల వరకు ఆరోగ్యంగా జీవించారని వివరించారు. తెలంగాణలోని నల్లమల, అచ్చంపేట, భద్రాచలం వంటి అటవీ ప్రాంతాల్లో దొరికే ఇప్పపువ్వును సేకరించడం ద్వారా గిరిజనులకు భారీ ఉపాధి కలుగుతుందని తెలిపారు. దీనిని శాస్త్రీయంగా బాటిలింగ్ చేసి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తే, గిరిజన కుటుంబాలు నెలకు రూ. 3 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దీనివల్ల మన సంపద బయటకు పోకుండా, తెలంగాణకు వేల కోట్ల రెవెన్యూ వస్తుందని వివరించారు. ఇప్ప సారా ప్రయోజనాలపై తాను సుమారు 200 పేజీల అధ్యయన నివేదికను సిద్ధం చేశానని, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై పూర్తిస్థాయిలో గళమెత్తుతానని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వం దీనిని లీగలైజ్ చేసి, ఒక బ్రాండ్‌గా మార్చాలని కోరుతానని, విపక్షాలు దీనిని రాజకీయం చేయకుండా, గిరిజనుల సంక్షేమం కోసం మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

# పెద్దమ్మ గుడి నిర్మాణమునకు విరాళం అందించిన వాల్మీకిలు



శ్రీరంగాపూర్ మార్చి 10 జనంసాక్షి. శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో పెద్దమ్మ గుడి నిర్మాణం జరుగుతున్న సందర్భంగా ప్రతి కులం నుండి దాతలుగా ముందుకు రావాలని గ్రామ పెద్దలు ప్రజలను కోరడం జరిగింది. దీనికి అనుకూలంగా వెంకటాపూర్ గ్రామ వాల్మీకి సోదరులు 1) మాజీ సర్పంచ్ కృష్ణయ్య 50 వేల రూపాయలు 2) వీరస్వామి నాయుడు (టూవ్షీ) ప్రభుత్వ ఉద్యోగి 25 వేల రూపాయలు 3) మెంటపల్లి తిరుపతయ్య నాయుడు 20000 రూపాయలు ఇది కాక 4) గర్భగుడికి గ్రానైట్స్ మార్బుల్స్ బండలు మెంటేపల్లి తిరుపతయ్య ఇప్పించడం జరిగింది. 5) గుమ్మడం కృష్ణయ్య 10000 వేల రూపాయలు గ్రామ పెద్దమ్మ గుడి మేనేజ్మెంట్ సభ్యులకు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెద్దలు మాజీ సర్పంచ్ కృష్ణయ్య, ప్రభాకర్ గౌడు, సూర గౌని ఎల్ల గౌడ్ , కొండయ్య గారి వెంకట స్వామి మెంటపల్లి తిరుపతయ్య, మెంటేపల్లి శ్రీనివాసులు, గంగారం వెంకటయ్య, వీరస్వామి నాయుడు ఏ సిటి ఓ (ప్రభుత్వ ఉద్యోగి)వార్డు మెంబర్ కుమ్మరి బాలరాజ్, ప్రవీణ్ కుమార్ నాయుడు, గుమ్మడం కృష్ణయ్య, మండల రిపోర్టర్ మెంటేపల్లి శంకర్ నాయుడు, కుమ్మరి నాగేంద్రము, సాకలి ఎల్లయ్య, బడే సాబ్, మంగలి కిట్టు, కుమ్మరి రాముడు,(మేస్త్రి) తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించినవారిని కఠినంగా శిక్షించాలి

**ప్రజా సంఘాల డిమాండ్**

అయిజ జనంసాక్షి : అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సర్కిల్‌లో సోమవారం రాత్రి 10 గంటల నుంచి 11 గంటల మధ్య భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎడమ చేతి చూపుడువేలును గుర్తుతెలియని దుండగులు విరగొట్టారు.విషయం తెలిసిన స్థానిక ప్రజా సంఘాలు తక్షణమే అంబేద్కర్ విగ్రహం ఎదురుగా నిరసనలు చేపట్టారు. ఈ దారుణ సంఘటనకు దారితీసినవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ విగ్రహం సమీపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా సంఘాల ప్రతినిధులు అయిజ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఎస్సై శ్రీనివాసరావు ని కలిసి వినతిపత్రం అందజేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామాల్లో పారిశుధ్యమే లక్ష్యం

**- తీగలపల్లిలో ముమ్మరంగా 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' పనులు**



నవాబుపేట మార్చి 10 (జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్ర) ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం 5 వ రోజు నవాబుపేట మండలంలో తీగల పల్లి పంచాయతీ లోస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ జడ్.పి.సి.ఈ.ఓ ,ఇంచార్జి డి.పి.ఓ వెంకటరెడ్డి తో కలిసిపరిశుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలోని రహదారులు, డ్రైనేజీలను శుభ్రం చేయించి, క్రిమిసంహారకంగా బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. పాఠశాల ఆవరణలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఎం.పి.డి. ఓ జయరాం నాయక్, ఎం.పి. ఓ భద్రు నాయక్,పంచాయతీ కార్యదర్శి నరేందర్,సర్పంచ్ లక్మమ్మ నారాయణ,ఉప సర్పంచ్ జి.అనిత రాజు తదితరులు పాల్గొన్నారు

# చోరీకి విఫలయత్నం

హత్నూర, మార్చి 10 (జనం సాక్షి) మండలంలోని కాసాల గ్రామంలో దొంగలు అర్ధరాత్రి ఓ ఇంట్లోకి చొరబడి చోరీకి యత్నించి విఫలమయ్యారు. గ్రామానికి చెందిన రొడ్డె లక్ష్మి కుటుంబం మూడు రోజుల క్రితం తమ ఇంటికి తాళం వేసి బందువుల ఇంటికి వెళ్ళారు.అయితే మంగళవారం ఉదయం తిరుగు ప్రయాణమై ఇంటికి చేరుకుని చూసేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది.దీంతో వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇంట్లోకి వెళ్లి చూడగా ఎలాంటి చోరీ జరగలేదని గ్రహించి ఊపిరి పీల్చుకున్నారు.





## స్త్రీల విద్యాభివృద్ధికి మూలం సావిత్రిబాయి

### - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం

మక్తల్, మార్చి 10 (జనంసాక్షి)
మక్తల్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, 5వవార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ వెంకటేష్, దళిత ప్రజా సంఘాల నాయకులు జీర్గల్ నగేష్, బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జ్ పాలెం వెంకటయ్య, కే ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు విజయ్ కుమార్, పుడమి ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవికుమార్ పాల్గొన్నారు.

## 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో గుండాల ఏకలవ్య విద్యార్థులకు ఆరోగ్య శిబిరం



వెల్దండ మార్చి 10 (జనంసాక్షి) : ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గుండాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పాండురంగ (శిశు వైద్య నిపుణులు) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలనలో భాగంగా చేపట్టిన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఉచిత మందులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సింధు, డాక్టర్ రమణ కుమార్, కవిత, డా. చంద్ర సింగ్ (ఆయుర్వేద వైద్య నిపుణులు) పర్యవేక్షకులు మరియు సూపర్ వైజర్లు మురళీకృష్ణ, మనోజ్ కుమార్, కవిత, ఫార్మసీ ఆఫీసర్ పుష్ప, ఏఎన్ఎం లు జహంగీర్ బీ, లక్ష్మీ కళ, ఆశా కార్యకర్త సుజాత మరియు వైస్ ప్రిన్సిపాల్ కోడెం భాస్కర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకం

దోహదపడుతుందన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 12వ తేదీన ప్రజాప్రతినిధులకు నిర్వహించు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణపై ఇప్పటికే షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని, దాని ప్రకారం జూన్ 12వ తేదీ వరకు ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని జిల్లాల అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని సిఎస్ పిలుపునిచ్చారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ఈనెల 12న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించే ఈ శిక్షణ తరగతుల్లో ఉదయం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పది థీమ్ లను వివరించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై తెలియజేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి వివిధ సంక్షేమ పథకాలు పొందుతున్న వారి సంఖ్య, ఇతర వివరాలన్నీ క్రోడీకరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని ఆయా షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేసినందున దాని ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. శిక్షణ కార్యక్రమానికి రావాల్సిందిగా ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, స్థానిక సంస్థల నర్సింగరావు, అదనపు ఎస్పి శంకర్,ఆర్డీవో శ్రీనివాసరావు,కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ రక్షించుకుందాం : సిపిఎం



వీపనగండ్ల, మార్చ్ 11( వీపనగండ్ల )
వీపనగండ్ల మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలా సమస్యలపై సిపిఎం బృందం పరిశీలన చేశారు.ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి డి బాల్రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల పరిశీలనలో భాగంగా ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకునేందుకు ఊరూర ఉద్యమం,ఉపాధి కూలీల పొట్ట కొట్టే వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాల్సిందే అన్నారు.ఈ చట్టంలో పనికి హామీ లేకపోవడంతోపాటు ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాలి,దేశ ప్రజల ఉపాధికి తూట్లు పొడిచి, కోట్లాదిమంది పేద ప్రజల ఉపాధి దెబ్బ తీయడమే బీజేపీ దేశభక్తి,కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసి,ఉపాధి కూలీలకు కూలీ చెల్లించడానికి ఇన్ని రకాలు ఇబ్బందుల,కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం,కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద కూలీలకు ద్రోహం చేసినట్లు కాదా అని కేంద్ర ప్రభుత్వాని ప్రశ్నించారు.పార్లమెంట్ లో హడావిడిగా బిల్లులు ఎందుకు తెస్తున్నారు. ఉపాధి హామీ కూలీలకు కనీస మంచి నీళ్లు,మెడికల్ కిట్, టెంట్ సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గ్రామ ఉపసర్పంచ్ వెంకటస్వామి, సిపిఎం నాయకులు చంద్రయ్య, కురుమయ్య, రాముడు,తదితరులు పాల్గొన్నారు.

## ఛలో బడంగ్ పేట్ సభను విజయవంతం చేయాలి



ఎర్రవల్లి,మార్చి10(జనం సాక్షి,): ఈనెల 15వ తేదీన బడంగ్ పేటలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే బహుజన రాజకీయ యుద్ధభేరి సభకు సంబందించిన కరపత్రాలను మంగళవారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గద్దెపాగ మణి కుమార్ మాట్లాడుతూ..బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకొని సభ ఉంటుందన్నారు. ఈ సభకు సంబందించిన గోడపత్రికలు, కరపత్రాలను నేడు ముఖ్య నాయకులతో కలిసి విడుదల చేయడం జరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అవసరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు పార్లమెంటు, అసెంబ్లీలో ఉండాలని కాన్షీరాం గారు 1984లో బహుజన్ సమాజ్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలో రాజకీయ ప్రకంపనలను సృష్టించిన కాన్షీరామ్ గారి జయంతి సందర్భంగా బడంగ్ పేటలో ఈనెల 15న భారీ బహిరంగ సభ ఉందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా నుండి అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, బహుజన మేధావులు హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేపల్లె రాజు, జిల్లా కార్యదర్శి సవారన్న, జిల్లా కోశాధికారి పరుశ రాముడు, జిల్లా మాజీ అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు,అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శాంతి రాజు, గద్వాల మండలం అధ్యక్షులు శివ, ఎర్రవల్లి మండల అధ్యక్షులు ధర్మవరం రాముడు, సీనియర్ నాయకులు బుచ్చన్న, బొజ్జన్న, మధు వాల్మీకి, రామ చంద్రుడు ఇతరులు పాల్గొన్నారు.

## జనసేనలో భారీగా చేరికలు

**మక్తల్ ఇంఛార్జి మణికంఠ గౌడ్**

కృష్ణ, మార్చి 10 (జనం సాక్షి):
కృష్ణ మండలంలో మక్తల్ జనసేనపార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా వివిధ పార్టీలనుండి యువకులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలో మంగళవారం భారీగా చేరారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం గుడెబల్లూర్ గ్రామంలో పూజారి కృష్ణ మూర్తి ,చక్రవర్తి, గడిపేటి ఆంజనేయులు చొరవతో రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు, మక్తల్ జనసేనపార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యం లో గ్రామ యువ కులు జనసేనపార్టీ ఆశయాలు పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు నచ్చి క్రియాశీల్ సభ్య త్వం తీసుకొని పార్టీ కండువా కప్పుకుని పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ గుడెబల్లూర్ గ్రామ యువకులు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ బలంగా ఉన్న ప్రతిపక్షాలు కలుపుకుని ఒక అడుగు ముందుకు వేసి జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ ని రాజకీయం లాభాపేక్ష లేకుండా పార్టీ నడుపుతున్న వైనం చూసి స్వచందంగా పార్టీలో చేరారు. ముందు ముందు మనమంతా యువకులం అందరం కలిసి పార్టీ బలోపేతం కోసం ప్రజల సమస్యల కోసం తెలంగాణ



సామాజిక న్యాయం కోసం పోరాడాలని ఇంటింటికి జన సేన పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు.ప్రజలకు మన వంతుగా అండగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ క్రియా శీల సభ్యత్వం తీసుకోవాలని పార్టీ కోసం పని చేసే జనసేనానికి కోసం మన పవన్ కళ్యాణ్ ఐదు లక్షల ఇన్స్యూరెన్స్ పథకం తీసు కొచ్చారనీ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క జన సైనికుడు వినియోగించుకోవాలని ఆయన అన్నారు.పూజారి కృష్ణ మూర్తి ,గడిపేటి ఆంజనేయులు,చాపలి శ్రీకాంత్, లిరవి,బాబు,ఆనంద్ ,తేజ,సబయ్య , గిర్కమాదేవ్ , శేఖర్,వెంకటేష్,కృష్ణ,వెంకటేష్ ,దేవురాజు తదితరులు జనసేనలో చేరారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలి

### – జిల్లా ఎస్పీ వినీత్



నారాయణపేట జిల్లా బ్యూరో
మార్చి10(జనం సాక్షి): వివాదాలు అనేవి పెంచు కోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని అవి జాతీయ లోక్ అదాలత్ ద్వారా సాధ్యం అవుతుందని నారాయణపేట జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు.ఉచిత న్యాయ సేవా అధికా ర సంస్థ ఆధ్వర్యంలో మార్చ్ 28వ తేది వరకు నారాయణ పేట జిల్లా కోర్టు, కోస్గి కోర్టు, మక్తల్ కోర్టులలో "జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ డం జరుగుతుందనీ తెలిపారు. ఈ సందర్భంగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని ఈ నెల 28వ తేదీ వరకు జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌం డబుల్ కేసులు, సివిల్ తగా దా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబం ధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ ,టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వ హించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు.జాతీయ లోక్ అదాలత్యు ద్వారా బాధి తులకు సత్వరమే న్యాయం జరుగుతుందని బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని ఎస్పీ కోరారు.

# గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడమే లక్ష్యం

## - ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య



మక్తల్, మార్చి 10 (జనంసాక్షి)
గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలో మాణిక్యం లాంటి క్రీడాకారులు ఎందరో ఉన్నారని అలాంటి ఆణిముత్యాలను వెలికి తీయడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ నిర్వహిస్తున్నట్లు మక్తల్ మాజీ ఎంపీపీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అన్నారు. ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ లో క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులంతా భాగస్వాములై పోటీలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం మక్తల్ పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ బి. రాజశేఖర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డితో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న చిన్న దేశాలు ఒలంపిక్స్ లో పథకాల పంట పండిస్తుంటే కొంతవరకు మన దేశం పథకాలు సాధించడంలో వెనుకబడి ఉందని అన్నారు. అందుకే ప్రపంచ స్థాయిలో మెరుగైన క్రీడా ప్రదర్శన ద్వారా పథకాలు సాధించే లక్ష్యంతో గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు క్రీడా ఆణిముత్యాలను వెలికి తీయడమే లక్ష్యంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ పేరిట ఏప్రిల్ 9 నుండి 24వ తేదీ వరకు క్రీడా పోటీలను పార్లమెంటు సభ్యులు డికె.అరుణమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 16 నుండి 40 సంవత్సరాల లోపు క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, రన్నింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పురుషులకు, మహిళలకు వేరువేరుగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, పార్లమెంటు స్థాయిలో ఈ క్రీడా పోటీలు ఉంటాయన్నారు. క్రీడాకారులు క్యూఆర్ కోడ్ ను ఉపయోగించి పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ పోటీలు పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడాకారుల ప్రతిభను ఆధారంగా మండల నియోజకవర్గ పార్లమెంటు స్థాయిలో ఎంపిక చేసి జాతీయ స్థాయిలో రాణించేందుకు అవకాశం కల్పిస్తామని అన్నారు.దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరగనున్న ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ లో క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కోరారు. క్రీడా పోటీలు విజయవంతం చేయడానికి బీజేపీ నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో క్రీడాకారులంతా ఈ పోటీలో పాల్గొనే విధంగా పార్టీ శ్రేణులు వారిని ప్రోత్సహించాలన్నారు.
విజేతలను ప్రోత్సహించేందుకు బహుమతులు అందజేయనున్నట్లు కొండయ్య వెల్లడించారు. అనంతరం వారు ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. బలరాం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కర్ని స్వామి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్, మున్సిపల్ కౌన్సిలర్లు పీకే .నరసింహ, టప్ప కృష్ణ, మాద్వర్ సర్పంచ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కనకరాజు, ప్రతాపరెడ్డి, కుర్వ హన్మంతు, కావలి వెంకటేష్, కొండ విజయకుమార్, వన్నవాడ శ్రీకాంత్, జయానందన్ రెడ్డి, నరేందర్, మంజు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమ చట్టాలపై అవగాహన

వనపర్తి బ్యూరో మార్చ్ 10 జనం సాక్షి
వృద్ధుల సంక్షేమ చట్టాలపై సమాజంలో అవగాహన కల్పించి, వృద్ధులకు తగిన న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో సీనియర్ సిటిజన్స్ జిల్లా స్థాయి కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సీనియర్ సిటిజన్స్ సమస్యలపై కమిటీ సభ్యులతో చర్చించారు.సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు సమాజంలో వృద్ధులు కుటుంబ పరంగా ఎదుర్కొంటున్న సమస్యలపై పలు కీలక సూచనలను చేశారు. సమాజంలో వృద్ధులైన తల్లిదండ్రులను పిల్లలు పట్టించుకునే విధంగా సంరక్షించుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ సభ్యులు సూచించారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి బాలాజీ నాయక్, డిఎంహెచ్వో సాయినాథ్ రెడ్డి, డి డబ్ల్యు ఓ సుధారాణి, ఆర్డీఏ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెరువులు, కాలువలు మరియు ప్రజా ప్రదేశాలలో చెత్త వేయకుండా స్వచ్ఛతను పాటించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ సూచించారు.



ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం కొత్తకోట మున్సిపాలిటీలోని చెనిగే చెరువు కట్ట వద్ద ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు.

**ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికల్లో భాగంగా మార్చి 12న నిర్వహించబోయే గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్య నాయక్ తెలిపారు.
మార్చి 12న నిర్వహించబోయే కౌన్సిలర్లు, సర్పంచుల ఒకరోజు శిక్షణ కార్యక్రమం విధివిధానాలపై మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్య నాయక్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మార్చి 12న కొత్తగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం



పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్థానికంగా కళ్యాణ్ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రజాప్రతినిధులు అందరికీ ఆహ్వానం పంపడం జరిగిందనీ, మార్చి 12న నిర్ధారిత ప్రణాళిక ప్రకారం శిక్షణ కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు మధ్యాహ్నం భోజనం సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగ వనపర్తి జిల్లాలో మొదటి థీమ్ అయిన పరిశుభ్రత, పైళ్ళ క్లియరెన్స్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో , జడ్పీ సి ఈ ఓ యాదయ్య, డీఎస్పీ బాలాజీ నాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# కర్ని పిహెచ్ సీలో ఉచిత వైద్య శిబిరం

మక్తల్, మార్చి 10 (జనంసాక్షి)
మక్తల్ మండలంలోని కర్ని గ్రామ పిహెచ్ సీ లో ప్రజా పాలన ప్రగతిలో భాగంగా మంగళవారం రోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. భాగంగా అన్ని రకాల వైద్య సేవలకు సంబంధించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఆర్థోపెడిక్, గైనకాలజీ, పెడియాట్రిక్, జనరల్ ఫిజీషియన్, కంటి వైద్య నిపుణులు అందరూ పాల్గొని ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చి క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి జయచంద్ర మోహన్, జిల్లా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, కర్నే పీహెచ్సీ డాక్టర్ తిరుపతి, సిబ్బంది శ్రీధర్, గ్రామ సర్పంచ్ రాధా దత్తురాం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



మిడ్జిల్. మార్చి10.( జనం సాక్షి) : మండలంలోని మసిగుండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యా బోధనలు బోధించడం జరిగింది. 15 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ విధులు నిర్వహించారు. డిఇఒగా వైష్ణవి, డిప్యూటి డిఇఒగా సౌమ్య, ఎంఇఒగా అక్షర, హెచ్ఎంగా నవదీప్ విధులు నిర్వహించారు. పాఠశాలను మండల విద్యాధికారి సరస్వతి పరిశీలించి నేటి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ శ్రీశైలం, గ్రామ ఉప సర్పంచ్ జనార్దన్ , ఉపాధ్యాయులు రాజేష్, గ్రామ పెద్దలు వెంకటయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

# పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

కృష్ణ, మార్చి 10 (జనం సాక్షి): కృష్ణ మండలం గుడేబల్లూరు గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఉచిత ఎగ్జామ్ ప్యాడ్ల ను బి ఆర్ ఎస్ 7వ వార్డు పంచాయితీ సభ్యులు కావలి తాయమ్మ మంగళవారం పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ సి. అమ్రేష్,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాకిటి సంతోష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గిర్ని శంకరప్ప, శివప్ప, వై తిమ్మప్ప, సి. సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి : ఇన్స్పెక్టర్



సంగారెడ్డి టౌన్ మార్చి 10 (జనం సాక్షి) : రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి మరియు ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడానికి సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించి, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచనలు ఇచ్చారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధిస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి తెలిపారు.. "ట్రాఫిక్ నిబంధనలు చట్టానికి మాత్రమే కాదు, మన ప్రాణాల రక్షణ కోసం అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలి" అని సూచించారు. ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి, బాధ్యతతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

## క్రమశిక్షణతో మంచి ఫలితాలు సాధించాలి

– ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ

ఉర్కొండ మార్చి 10, (జనం సాక్షి)

విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు చేరాలని స్థానిక ఎస్సై కృష్ణదేవ తెలిపారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై కృష్ణదేవ పాల్గొని పదవ తరగతి విద్యార్థులకు పరీక్షకు ఉపయోగపడేలా జామెట్రీ బాక్సులు, పెన్నులు బహుకరించడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి ఆనంద్, ఉపాధ్యాయులు శ్రీశైలం, జగదీష్, సురేష్ బాబు, కృష్ణయ్య, ఇబ్రహీం, పర్వతాలు, సరళ, స్వస్తిత, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

మహిళా ఉద్యోగులు, ప్రజాసేవలో మహిళా ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రత్యేకతను చాటుకుంటూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారని పేర్కొన్నారు.

టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలు, పురుషులు సమానులని అన్నారు. పిల్లలకు మొదటి గురువు తల్లేనని, ఆడ మగ అన్న తేడా లేకుండా పిల్లలను క్రమశిక్షణతో పెంచి మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిపైనే ఉంటుందని పేర్కొన్నారు.

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని చెప్పారు. ఈ సందర్భంగా మహిళల రక్షణకు సంబంధించిన పలు చట్టాల గురించి ఆమె వివరించారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు మేమెంటో, సర్టిఫికెట్ అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు న్యూట్రిషన్ కిట్స్ అందజేశారు. అంతకుముందు పలువురు వక్తలు మహిళా దినోత్సవం ప్రాముఖ్యతపై ప్రసంగించగా, బాలసదనం విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ కుమార్, డిడబ్ల్యూఓ లలిత కుమారి, డిఆర్డీవో జ్యోతి, జిల్లా అధికారులు, డిఎంఅండ్‌హెచ్ఓ, సీడీపీవోలు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.




## ఆరోగ్యవంతమైన యువత నిర్మాణమే పీఎం సంసద్ ఖేల్ లక్ష్యం




నారాయణపేట మార్చి 10(జనం సాక్షి):దేశంలో ఆరోగ్య వంతం అయిన శక్తి వంతం అయిన యువకుల నిర్మాణమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పిఎం సంసద్ ఖేల్ పోటీలు నిర్వహిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డితెలిపారు.మంగళవారం నారాయణపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు పిఎం సంసద్ ఖేల్ పోటీల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహిస్తూ ఆరోగ్యవంత మైన శక్తి వంతమైన యువత ను నిర్మించాలని దేశ వ్యాప్తం గా ప్రతి పార్లమెంటు పరిధిలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నా రని తెలిపారు.గతంలో ఏ ప్రభుత్వం క్రీడలపై దృష్టి పెట్టలేదనిఅన్నారు.నరేంద్రమోడీ ప్రధాని అయ్యాక క్రీడ లను ప్రోత్సహిస్తూ ప్రపంచ దేశ జాబితాలో భారతదే శాన్ని పదులరెట్లలో పెంచా రని అన్నారు.గ్రామీణ స్థాయి నుంచి పోటీలు జాతీయ స్థాయిలో నిర్వహిస్తూ ఆణి ముత్యాలను వెలికి తీస్తు న్నారని అన్నారు.ఈ పోటీలు ఇదివరకే ముగిశాయని అయితే తెలంగాణ రాష్ట్రం లోపంచాయితీ,మున్సిపాలిటీ ఎన్నికలు ఉన్నందున నిర్వహించలేక పోయామని తెలిపారు.ప్రస్తుతం పిఎం సంసద్ ఖేల్ కింద పాల మూరు పార్లమెంట్ పరిధిలో ఏప్రిల్9 నుంచి 24 వరకు పోటీలు జరుగుతాయని తెలిపారు.అందులో పాల్గొనే క్రీడాకారులు నేటి నుంచి ఈ నెల 24 వరకు నమోదు చేసుకోవాలని సూచించా రు.మండల స్థాయి,అసెంబ్లీ నియోజవర్గస్థాయి,పార్లమెంట్ స్థాయిల్లో పోటీలు జరుగు తాయని తెలిపారు.పోటీలో పాల్గొనే క్రీడాకారులు క్యూ ఆర్ కోడ్ ద్వారా నమోదు చేసుకోవాలనిసూచించారు.ఈ సమావేశంలో కేంద్ర ప్రభు త్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,బిజెపి నాయకులు లక్ష్మి శ్యామ్ సుందర్,సిద్ది వెంకట్ రాములు,రఘు రామ య్య గౌడ్,మిర్చి వెంకటయ్య, కౌన్సిలర్లు సత్య రఘుపాల్, కే.ప్రభాకర్,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదండాపూర్ నిర్వాసితులకు అండగా నిలిచాం

### ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల, మార్చి 10 (జనంసాక్షి): ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం ఆర్అండ్ఆర్ ప్యాకేజీని పెంచి అండగా నిలిచామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగిల్ ఫ్యామిలీకి రూ. 6.5 లక్షలు, జాయింట్ ఫ్యామిలీకి రూ. 16 లక్షలు మాత్రమే పరిహారం ఇచ్చి వివక్ష చూపిందని, తమ ప్రభుత్వం ఆ తేడా లేకుండా అందరికీ సమానంగా రూ. 18 లక్షల పరిహారాన్ని ప్రకటించిందని తెలిపారు. దీనివల్ల నిర్వాసితులకు రూ. 2 లక్షల నుండి రూ. 12 లక్షల వరకు అదనపు లబ్ధి చేకూరుతుందని, వల్లూరు, వల్లూరు తాండాల నిర్వాసితులకు కూడా ఈ పెంపు వర్తిస్తుందని వివరించారు. పెంచిన అదనపు పరిహారంతో కలిపి మొత్తం రూ. 374 కోట్లను రెండు నెలల్లోనే చెల్లిస్తామని, అలాగే ప్లాట్లను కూడా ప్రభుత్వమే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇస్తుందని వెల్లడించారు. పరిహారం సమస్య పరిష్కారమైనందున ప్రాజెక్టు పనులు సాఫీగా సాగేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఇకపై ఎవరైనా రాజకీయ కారణాలతో పనులను అడ్డుకుంటే సహించేది లేదని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వ ఆస్పత్రి పడకల సంఖ్య 100కు పెంపు: జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రి పడకల సంఖ్యను 50 నుంచి 100కు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. గతంలో ఈ ఆస్పత్రి స్థాయిని 100 నుంచి 50 పడకలకు తగ్గించగా, దీనివల్ల వైద్య సదుపాయాలు తగ్గుతాయని ప్రజల్లో ఆందోళన వ్యక్తమవడంతో సమస్యను ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో తిరిగి 100 పడకల హోదాను పునరుద్ధరించినట్లు తెలిపారు. దీనితో పాటు బాలానగర్ సీహెచ్‌సీ పడకల సంఖ్యను కూడా 23 నుంచి తిరిగి 30కి పెంచుతూ ఉత్తర్వులు వచ్చాయని వివరించారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్



నారాయణఖేడ్,మార్చి10(జనం సాక్షి) ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణం లో నిర్వహించాలని సబ్ కలెక్టర్ ఉమా హారతి ,మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం జరుగుతున్న పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా,పారదర్శకంగా నిర్వహించాలన్నారు.పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు.హాజరు వివరాలు,సీసీ కెమెరా పని తీరు,త్రాగు నీరు,వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసు కున్నారు.పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలన్నారు.మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్షలు పూర్తయ్యేంతవరకు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అనుమాతులు లేకుండా బంజారు దొడ్డిని కూల్చారు

### ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత

శివ్వంపేట మార్చి 10 జనంసాక్షి : శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామం లో 1996 లో దళిత నాయకులు బంజర దొడ్డిని నిర్మించారని, ప్రస్తుత పంచాయతీ పాలకవర్గం ఆ బంజర దొడ్డిని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కుల్చివేసి అక్కడ నూతనంగా మహిళ భవనం నిర్మాణం చేస్తున్నారని మాజీ ఉప సర్పంచ్ రామారం నర్సింలు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ భవనం యొక్క పిల్లర్లను గ్రామానికి చెందిన పేదవాడు అయినా చేగూరి కుమార్ గౌడ్ స్థలాన్ని అన్యాయంగా ఆక్రమించి, అతడి స్థలంలో ఈ భవన చేస్తున్నారని, దీనియొక్క నిర్మాణ పనులు ప్రారంభించిన రోజున నేను సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ 2 ఫీట్ల మేర ప్రైవేట్ స్థలంలోకి జరిగి నిర్మాణం ఎలా చేస్తారని ప్రశ్నించానని, ఆ సమయంలో అక్కడ పంచాయతీ కార్యదర్శి రాజు అక్కడ లేరని ఆయన అన్నారు. భవన నిర్మాణ గుత్తేదారు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన మట్టలు విని, వారితో అంటకాగుతూ పంచాయతీ కార్యదర్శి నాపై ఫిర్యాదు చేసి అక్రమ కేసు నమోదు చేయించారని నర్సింలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి నాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ మంగళవారం మాజీ ఉపసర్పంచ్ నర్సింలు మండల కేంద్రమైన శివంపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మను కలిసి పంచాయతి కార్యదర్శి తలకోక్కుల రాజును తక్షణమే సస్పెండ్ చేయలని ఆయన వినతి పత్రం అందజేశారు. నాకు న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటానని, బుధవారం జిల్లా పంచాయతీ అధికారిని కలిసి సమస్యను నివేదిస్తానని, అక్కడ న్యాయం జరగకుంటే గురువారం జిల్లా కలెక్టర్ కలిసి ఫిర్యాదు చేస్తానని నర్సింలు తెలిపారు.



# శారీరక దృఢత్వానికి క్రీడలు అవసరం : ఎస్పీ





మెదక్ జిల్లా బ్యూరో, మార్చ్ 10 (జనం సాక్షి): క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయని... క్రీడలతో ఒత్తిడి దూరమవుతుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పోలీసు వార్షిక క్రీడోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ జెండా ఆవిష్కరించి క్రీడా పోటీలకు ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడోత్సవాల ప్రారంభానికి ముందు నిర్వహించిన పరేడ్‌ను ఎస్పీ పరిశీలించి సిబ్బంది నుంచి వందనం స్వీకరించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొంటూ క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం పోలీసు సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తూ అనేక సవాళ్లను ఎదుర్కొంటారని, అలాంటి పరిస్థితుల్లో శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించి విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయని తెలిపారు. అదేవిధంగా క్రీడా పోటీలు సిబ్బందిలో ఐక్యత, జట్టు భావన, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. విధుల్లో ఎంత నిబద్ధతతో పనిచేస్తారో, అదే ఉత్సాహంతో క్రీడల్లో కూడా పాల్గొని ప్రతిభ కనబరచాలని సూచించారు. ఇటువంటి క్రీడా కార్యక్రమాలు పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా కీలకంగా ఉంటాయని చెప్పారు. ఈ క్రీడోత్సవాల్లో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, పరుగుపందెం, లాంగ్ జంప్, షాట్‌పుట్ వంటి పలు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ముగింపు కార్యక్రమంలో బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, సీఐలు మహేష్, రేణుక రెడ్డి, కృష్ణమూర్తి, జాన్ రెడ్డి, వెంకట రాజా గౌడ్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కూరగాయల సంత ప్రారంభించిన సర్పంచ్ సునీత రెడ్డి



ఉర్కొండ మార్చి 10, ( జనం సాక్షి ) మా అభివృద్ధిలో మరో ముందు అడుగు వేసి గ్రామ ప్రజల సౌకర్యార్థం కూరగాయల సంతను మంగళవారం రోజు గ్రామ సర్పంచ్ సునీత రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. మండలంలోని ఇప్ప పహాడ్ గ్రామంలో సంత ప్రారంభోత్సవశీ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలు నిత్యవసర సరుకులైన కూరగాయలు కొనుక్కోవడానికి వేరే గ్రామం వెళ్లకుండా మన గ్రామంలో అందరికీ అందుబాటులో రైతులు పండించిన నాణ్యమైన కూరగాయలు అందుబాటులో తీసుకో రావాలని ఉద్దేశంతో కూరగాయల సంతను ప్రారంభించామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాగ్యరాణి శివ , వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ బృందం ఆధ్వర్యంలో శుభ్రతా - పర్యావరణ అవగాహన



నాగర్ కర్నూల్, మార్చి 10 (జనంసాక్షి): పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(స్వయం ప్రతిపత్తి) కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీం) విద్యార్థులు సమాజ సేవా భావంతో ముందుకు సాగుతూ గ్రామీణ ప్రాంతాల్లో శుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ సమ్మర్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమాల క్రమంలో బిజినపల్లి మండల పరిధిలోని వట్టెం గ్రామంలో ఐదవ రోజు శ్రీ నారద గిరి గుట్టపై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం పరిసరాల్లో మరియు బాలికల కళాశాల పరిసరాల్లో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆలయం చుట్టుపక్కల ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అలాగే అక్కడ పేరుకుపోయిన చెత్తను, పెద్ద పెద్ద కర్ర దుంగలను తొలగించి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. విద్యార్థులు సమూహంగా పని చేస్తూ ఆలయ పరిసరాలను మరింత అందంగా, పరిశుభ్రంగా మార్చేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ, శుభ్రత యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఎన్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ పి. రాములు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. అలాగే ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డా. సి. నాగరాజు మరియు శివ దొడ్డ, అధ్యాపకులు మనోజ్ కుమార్, వట్టెం గ్రామ సర్పంచ్ పి. జ్యోతి శంకర్, ఉపసర్పంచ్ వి. వినీత్ గౌడ్ తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. సమాజ సేవలో ముందుండి పాల్గొంటున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డా. సి. నాగరాజు మరియు శివ మాట్లాడుతూ, గ్రామాల్లో శుభ్రత, చెట్ల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం వంటి అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సామాజిక చైతన్యం పెరుగుతాయని వారు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయం పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణాన్ని కాపాడాలని గ్రామ ప్రజలు మరియు విద్యార్థులు సంకల్పం వ్యక్తం చేస్తూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# జడ్చర్ల వి.హెచ్.పి అధ్యక్షుడిగా ముచ్చర్ల శ్రీకాంత్



జడ్చర్ల మార్చ్ 10 (జనంసాక్షి): విశ్వహిందూ పరిషత్ జడ్చర్ల పట్టణ అధ్యక్షుడిగా ముచ్చర్ల శ్రీకాంత్ నియమితులయ్యారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మద్ది యాదిరెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డిలు ముచ్చర్ల శ్రీకాంత్ ని జడ్చర్ల పట్టణ అధ్యక్షులుగా నిర్మించినట్లు తెలిపారు. హిందూ ధర్మ రక్షణకు, సంస్థ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పట్టణంలో సంస్థ కార్యకలాపాలను మరింత ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు.

# పాఠశాలల తనిఖీ లింగాల యం.ఈ.ఓ

-- బోధన, హాజరు, మధ్యాహ్న భోజనంపై ప్రత్యేక సూచనలు



లింగాల,మార్చ్,10 (జనం సాక్షి) లింగాల మండల విద్యాధికారి శ్రీ బషీర్ అహ్మద్ పి ఎస్ జీలుగుపల్లి, పి ఎస్ బాకారం, యు పి ఎస్ కోమటికుంట పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. ఎఫ్.ఎల్ .యస్. బోధనపై మూడవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు టీచింగ్ డైరీ ప్రకారం విద్యా బోధన నిర్వహించాలని పాఠశా కు ఇన్ టైమ్ లో రావాలి,తరగతి గదిలో మొబైల్ వాడరాదు అని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం క్రమం తప్పకుండా మెను ప్రకారం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

– మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి

నంగునూర్ , మార్చి 10( జనం సాక్షి ) మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు మండలంలోని ఘనపూర్ గ్రామంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో ఉన్నత స్థానాల్లో ఉంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిలు ఉప సర్పంచ్ ఏపీఎం శ్రీనివాస్ సీసీ లు ప్రేమలత శ్రీనివాస్ లింగం మల్లేశం సేనాపతి సిఏ లు సులోచన మాదవి వివో అర్థం చేసుకో ఎందుక్కు ఓబీ రజిత సుకన్య తదితరులు పాల్గొన్నారు.






## మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**

రామచంద్రపురం,మార్చి 10(జనం సాక్షి) మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదిగి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళ వారం రామచంద్రపురం పట్టణంలోని ఆమె నివాసంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల కోసం ఆటలు, పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నారని, ఆర్థికంగా స్వావలంబన సాధించి రాజకీయ రంగంలో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. మహిళల సాధికారతతోనే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ మహిళా అధ్యక్షురాలు మాధురి ఆనంద్, కౌన్సిలర్లు, జిల్లా మరియు రాష్ట్ర పదాధికారులు, బూత్ స్థాయి నాయకురాళ్లు, పట్టణ, మండల నాయకురాళ్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా భవన నిర్మాణానికి తీరిన నీటి సమస్య

– రూ.1,50,000 వేల సొంత నిధులతో బోరు
వేయించిన బిఆర్ఎస్ నేత పడమటి అనంత్ రెడి,



కొండాపూర్ మార్చ్ 10 జనం సాక్షి మండల పరిధిలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడమటి అనంతరెడ్డి, తన దాతృత్వాన్ని మరోసారి చాటా రు గ్రామంలోని మహిళా డ్వాక్రా భవన నిర్మాణానికి తన సొంత 1,50,000వేల రూపాయల నిధులతో బోరు వేయించి నీటి సమస్య తీర్చారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు సంఘాల భవన నిర్మాణానికి తన వంతు సహకారంతో బోరు వేయించి నీటి సమస్యను తీర్చినందుకు జనహృదయ నేత పడమటి అనంత్ రెడ్డికి డ్వాక్రా సంఘాల మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

జిల్లాలో ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు
గీతా జూనియర్ కాలేజ్ హాజం పురలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను
పరిశీలించిన అదనపు కలెక్టర్
– జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్, మార్చి 10 (జనం సాక్షి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. మెదక్ పట్టణంలోని 26 వార్డు లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమన్నీ చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజలంతా పరిశుభ్రత పాటించాలని, పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , వైస్ చైర్మన్ దొంతి నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి టీకా

తూప్రాన్ మార్చి 10 ( జనం సాక్షి):

తూప్రాన్ మార్చి 10 ( జనం సాక్షి):::తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి మరియు తూప్రాన్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి ప్రారంభించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పశు వులలో గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాల కార్యక్రమం మార్చి 10 నుండి ఏప్రిల్ 9 వరకు నిర్వహించడం జరుగుతుందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. గాలికుంటు వ్యాధి వైరస్ వ్యాప్తి వలన ఒక పశువు నుండి మరో పశువుకు వేగంగా సోకుతుంది అని వ్యాధి గ్రస్త పశువు నోట్లో మరియు గిట్టలలో పుండ్లు ఏర్పడి మేయడం నడవడం జరుగదు అని అధిక జ్వరం వస్తుందని, పాడి పశువుల పాల ఉత్పత్తి తగ్గుతుంది నోట్లో నుండి చొంగ కారుతుంది పశువుల పునరుత్పత్తి



సామర్థ్యం తగ్గిపోతుంద అని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పశు వైద్య ఉప కేంద్రం పశువైద్య సహాయకులు లింగమూర్తి గోపాలమిత్ర అశోక్ గ్రామ వార్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన .. గ్రామీణ ప్రజలకు వైద్య శిబిరం



మల్దకల్ మార్చి 10 (జనంసాక్షి)గ్రామీణ ప్రజలకు వైద్య శిబిరం ద్వారా వైద్య సేవలు అందించి, అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి చికిత్సతో పాటు ఉచిత మందులు అందించామని డాక్టర్ స్వరూపారాణి తెలిపారు. మంగళవారం మల్దకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె.సంధ్య కిరణ్మయి ఆధ్వర్యంలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రత్యేక స్పెషలిస్ట్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్దకల్ మండల సర్పంచ్ ఉప్పరి చిట్టెమ్మ,ఉప సర్పంచ్ సత్యమ్మ స్పెషలిస్ట్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నిపుణ వైద్య సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని,ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమెసూచించారు. తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులను గద్వాల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కు రిఫర్ చేసినట్లు తెలిపారు.ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో మొత్తం 193 మంది ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారని ఆమె తెలిపారు.వీరిలో చిన్నపిల్లలు 25 మంది,కంటి సమస్యలతో 27 మంది,ఎన్సీడీ వ్యాధులతో 54 మంది,రెఫరల్ 21,సాధారణ జబ్బులతో 56 మంది,దంత సమస్యలతో 2 మంది వైద్యులను సంప్రదించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటస్వామి,సూపర్వైజర్ శ్రీధర్,ఆరోగ్య, ఆశా,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతాంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్

**బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి**

సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమయానికి రైతుబంధు అందించారని.......వ్యవసాయాన్ని రాష్ట్రానికి వెన్నెముకగా నిలిపారని గుర్తు చేశారు. కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పంట కోతకు వచ్చిన కూడా ఇప్పటివరకు రైతుబంధు డబ్బులు జమ చేయలేదన్నారు. ఉగాది పండుగలోగా రైతులందరికీ రైతుబంధు అందించి, పొద్దుతిరుగుడు, మొక్కజొన్న, కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని....... లేనిపక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో కౌన్సిలర్ లు నాగరాజు రెడ్డి, మల్లిఖార్జున్, నాయకులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొన్నమల్ల రాములు, ఇర్షాద్ హుస్సేన్, సత్యం రెడ్డి, దరిపల్లి శ్రీనివాస్, సయీద్ , సాయి చరణ్ గౌడ్ కిట్టు, శ్రీనివాస్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

## పంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన ఎంపీడీవో

ఉర్కొండ మార్చి 10, ( జనం సాక్షి ) ;

గ్రామపంచాయతీ రికార్డులలో పారదర్శకత ఉండాలని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని ఊర్కొండపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పంచాయతీ రికార్డులు, నిధుల వినియోగం, అభివృద్ధి పథకాల ఫైళ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణలో పారదర్శకత ఉండాలని, ఎప్పటి కప్పుడు ఫైళ్లను క్రమబద్ధీకరించాలని పంచాయతీ కార్య దర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ , ఏపీవో,సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.





## కౌన్సిలర్ సౌజన్య దిలీప్ రెడ్డికి ఘన సన్మానం

పెబ్బేరు మార్చి 10 జనం సాక్షి

పెబ్బేరు మున్సిపల్ పరిధిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన వల్లపురెడ్డి సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి దంపతులను పూలమాల శాలువాలతో మంగళవారం ఘనంగా సన్మానించారు.. ప్రజా సేవలో భాగస్వాములు కావడం గొప్ప విషయం అని మిత్రులు కొనియాడారు. పెబ్బేరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరంలో వారంతా కలిసి చదువుకున్నారు. ప్రజాసేవ కోసం కౌన్సిలర్ గా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. కౌన్సిలర్ సౌజన్య దిలీప్ రెడ్డి సమాజనికి ఆదర్శం కావాలని అభినందించారు.

భార్యాభర్తల పంచాయితీతో

# పోలీస్ స్టేషన్‌లోనే పోలీసుల ముందే ఇరువర్గాల మధ్య ఘర్షణ

**పరిస్థితి అదుపు తప్పడంతో లాఠీఛార్జి చేసిన పోలీసులు స్పృహ కోల్పోయిన మహిళ గాంధీ ఆసుపత్రికి తరలింపు, అనంతరం ప్రైవేట్ ఆసుపత్రికి మార్చిన కుటుంబీకులు**



తూప్రాన్, మార్చి 10 (జనం సాక్షి)::: మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం భార్యాభర్తల మధ్య జరిగిన కుటుంబ వివాదం పెద్ద ఎత్తున ఘర్షణకు దారి తీసింది. ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి ఒకరిపై ఒకరు దాడులకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ సంఘటనలో పలువురు గాయపడగా, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్‌కు చెందిన మన్నె దుర్గయ్య మూడో కుమార్తె జ్యోతి నీ చేగుంట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కాశభోయిన ఉదయ్ కిరణ్‌కు 2024 ఆగస్టు 18న వివాహం చేశారు. ఇటీవల ఈ దంపతులకు ఒక అమ్మాయి, ఒక అబ్బాయి కవల పిల్లలు పుట్టారు. ప్రస్తుతం జ్యోతి బాలింతగా తల్లి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటోంది. కవల పిల్లల ఆరోగ్య సంరక్షణ విషయమై భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో భర్త ఉదయ్ కిరణ్ తన భార్య జ్యోతి పై చేయి చేసుకున్నాడని ఆమె తండ్రి మన్నె దుర్గయ్య, అన్న మన్నె నాగరాజు తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాలను పోలీసులు స్టేషన్‌కు పిలిపించి పెద్దల సమక్షంలో సయోధ్య కోసం మాట్లాడాలని సూచించారు.
అయితే స్టేషన్‌లో మాట్లాడుకుంటున్న సమయంలో మాటామాటా పెరిగి రెండు వర్గాల వారు ఒకరిపై ఒకరు దాడులకు దిగారు.
చెప్పులు, చేతులు, కాళ్లు, పిడిగుద్దులు మాత్రమే కాకుండా చేతికి దొరికిన వస్తువులతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో పోలీస్ స్టేషన్ ప్రాంగణం యుద్ధరంగాన్ని తలపించింది.
ఈ ఘర్షణలో జ్యోతి పై ఒక వ్యక్తి తన చేతిలో ఉన్న హెల్మెట్‌తో తలపై, మెడపై బలంగా కొట్టడంతో ఆమె తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయి కింద పడి పోయింది. వెంటనే ఆమెను పోలీస్ స్టేషన్ గేటు వద్ద పడుకోబెట్టి కుటుంబ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు.
తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్‌కు చెందిన అమ్మాయి కుటుంబ సభ్యులను బయటకు పంపించి, చేగుంట మండలం రాంపూర్‌కు చెందిన అబ్బాయి కుటుంబ సభ్యులను స్టేషన్‌లోనే ఉంచి మర్యాదలు చేస్తున్నారంటూ పోలీసులు పై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.
పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు లాఠీఛార్జి చేసి ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని నియంత్రణలోకి తీసుకువచ్చారు.
గాయపడిన జ్యోతిని చికిత్స కోసం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం తలకు, మెడకు తీవ్ర గాయాలు ఉన్నట్లు గుర్తించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ లో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేశారు.
అనంతరం కుటుంబ సభ్యులు ఆమెను కొంపల్లి లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో తూప్రాన్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
విషయం తెలిసిన వెంటనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ తూప్రాన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం అబ్బాయి తరపున వచ్చిన వారిని స్టేషన్ నుంచి బయటకు తీసుకువచ్చి వారి వాహనాలలో సురక్షితంగా పంపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బాల్య వివాహాలను అరికడదాం

**బాల్య వివాహ-ముక్తి భారత్ అవగాహన సదస్సులో తాసిల్దార్ వరలక్ష్మి**



శ్రీరంగాపూర్ మార్చ్ 10 జనం సాక్షి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో బాల వివాహ ముక్తుభారత్ ప్రోగ్రామ్ లో భాగంగా ఒకరోజు శిక్షణ కార్యక్రమం మత పెద్దలకు (పురోహితులకు, ఖాజీలకు, పాస్టర్స్ కు) బాల్యవివాహాల నిర్మూలకై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమమును శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎం రాంబాబు హాజరై మాట్లాడుతూ వనపర్తి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పూజారి అన్నయ్య మాట్లాడుతూ తప్పనిసరిగా అమ్మాయిలకు వివాహం చూసేటప్పుడు బోనఫైడ్ చూసి వివాహ సంబంధాలు లగ్న పత్రిక పెడతామని, తప్పనిసరిగా చిన్న వయసులో ఎవరికి వివాహాలు జరగకుండా మా బ్రాహ్మణ పురోహితుల సంఘం లో కూడా చెప్తామని తెలిపారు. అదేవిధంగా తాసిల్దార్ వరలక్ష్మి మాట్లాడుతూ శ్రీరంగాపూర్ మండలాన్ని బాలవివాహత రైతు మండలంగా మార్చేందుకు మేమందరం కృషి చేస్తామని ఆళ్ల మండలంలో ఎవరు దృష్టి కైనా బాలయ్య జరుగుతున్నట్లు తెలిస్తే మా దృష్టికి తీసుకొస్తే వెంటనే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఎంపీడీవో రవి నారాయణ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మా పంచాయతీ సెక్రెటరీ ద్వారా విసిపిసి నందు గ్రామంలోని అందరి సభ్యులకు బాలల దినోత్సవ అవగాహన కల్పిస్తామని చెప్పారు. తర్వాత ఎస్సై హిమబిందు, మాట్లాడుతూ మా ఆయన అమ్మాయిలకు ఎవరైనా వాళ్ళవివాహాలు చేయాలని ప్రయత్నించిన ప్రోత్సహించిన అనుమతించిన అట్టి బాల్యవివాహానికి హాజరైన వారందరు పైన వాళ్ళ సేద చట్టం 2006 ప్రకారం బై కేసులు బుక్ చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా శ్రామిక వికాస కేంద్రం డైరెక్టర్ ఎస్వికే లక్ష్మణరావు మాట్లాడుతూ బాలల హక్కుల రక్షణలో ప్రభుత్వాధికారులు మరో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వారు హక్కులకు భంగం కావు కలవకుండా కాపాడిసిన అవసరం మన అందరి పైన ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎం రాంబాబు,స్థానిక ఎమ్మార్వో వరలక్ష్మి , ఎంపీడీవో రవి నారాయణ , ఎస్సై హిమబిందు , ఐసిడిఎస్ సూపర్వైజర్ వినోద , జానంపేట సర్పంచ్ రాముడు , డీసీపీ యు స్టాఫ్, చైల్డ్ లైన్ స్టాఫ్, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టాలి



మల్దకల్ మార్చి 10(జనంసాక్షి)మండల పరిధిలోని విఠలాపురం గ్రామంలో మంగళవారంమహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సర్పంచు అధ్యక్షతన ఈ గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా బాలల సంరక్షణ ప్రతినిధి ప్రకాష్ హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలు,బాల కార్మికులు బాలలపై జరిగే శారీరక, మానసిక లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైతన్యం చేయాలని,1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ ప్రతినిధి ప్రకాష్ ,సర్పంచ్ సులాంతమ్మ,పంచాయతీ కార్యదర్శి తిరుమలేష్, స్కూల్ హెడ్ మాస్టర్స్, ఓబులేష్,హరిప్రియ, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు నిర్మాణం బాగుంది : ఆర్డీవో



శివ్వంపేట మార్చి 10 జనంసాక్షి : ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం బాగుందని నర్సాపూర్ రెవిన్యూ డివిజన్ అధికారి రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన శివంపేట మండలంలో పర్యటించి పలు ఆకస్మిక తనిఖీ లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో, స్థానిక తహసీల్దార్ కమలాద్రి, ఎంపీడీఓ వెంకట లక్ష్మమ్మ లతో కలిసి మండల కేంద్రమైన శివంపేటలోని ఎరువుల దుకాణాన్ని సందర్శించి, ఆన్లైన్ ద్వారా ఎరువుల పంపిణీ ఏ విధంగా ఉందని అక్కడ ఉన్న వారిని అడిగి తెలుసుకున్నారు, ఇదే క్రమంలో ఫర్టిలైజర్ షాపులో రికార్డులను పరిశీలించారు. అక్కడి నుంచి అధికారుల బృందం శివ్వంపేట లోని కొడకంచి శోభ వీరస్వామి దంపతులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు పరిశీలించి, ఇల్లు నిర్మాణం బాగుందని ఆర్డిఓ సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడి నుంచి మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠ శాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసీ ఉపాధ్యా యినీ, విద్యార్థుల హాజరు రిజిస్ట్రార్ లను పరిశీలించారు. ఈ సమయంలో ఆర్డిఓ వెంట తహసీల్దార్ కమలాద్రి, ఎంపీడీఓ వెంకట లక్ష్మమ్మ, ఏవో లావణ్య, కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి మంజుల, శివంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, వార్డు సభ్యులు శేరిపల్లి నరేష్ ఉన్నారు.

## పక్కగా భూ హక్కులకోసం రీసర్వే

– జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ జిల్లా బ్యూరో, మార్చ్ 10 (జనం సాక్షి): పక్కగా భూ హక్కుల కోసం రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ వివరించారు. మంగళవారం రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో నిర్వహించిన భూభారతి రీ సర్వే అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. 100 సంవత్సరాల పూర్వం నిజాం ప్రభుత్వం 35 నుంచి 40 సంవత్సరాల మధ్య కష్టపడి పనిచేసి భూమి నక్ష ను రూపొందించడం జరిగిందన్నారు. అప్పటినుంచి కొన్ని గ్రామాల్లో భూనక్షల్లో సమస్యల తలెత్తయన్నారు. వాటిని పరిశీలించి పరిష్కరిం చేందుకే భూ రీ సర్వే కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసి ప్రతి భూ కమతానికి ఆన్లైన్ డిజిటలైజేషన్లో పొంద పరుస్తామన్నారు. ఏలాంటి భూ వివాదాలు లేకుండా చేసి,భూమికి భూధార్ ను అందించడం జరుగుతుందన్నారు. భూమి ప్రతి రైతుకు ఒక సెంటిమెంట్ అని ,భూమికోసం రైతులు పరితపిస్తూఉంటారన్నారు. భూ సమస్యలు లేకుండా చేయడమే దీని ఉద్దేశం అన్నారు.జిల్లాలో 24 గ్రామాల్లో భూ రిసర్వే ను శాస్త్రీయంగా నిర్వహించి రైతుల భూ హక్కులను పరిరక్షిస్థామన్నారు. భూ రిసర్వే అనంతరం విదేశాల్లో ఉన్న వాళ్ళు సైతం పక్కగా వారి భూమిని పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి,ఎ .డి ల్యాండ్ సర్వే కిషన్, డి.పి ఆర్ ఓ రామచంద్ర రాజు,తహసిల్దార్ రజనీ,ఎంపీడీవో గ్రామ సర్పంచ్ యాదగిరి, ఉప సర్పంచ్ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీని కాపాడేది కాంగ్రెస్ పార్టీనే

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ**

సిద్దిపేట బ్యూరో( జనంసాక్షి)
ఉపాధి హామీ ని బలహీన పరిచేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం బూర్గుపల్లి, ఎన్సన్‌పల్లి గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను ఆయన కలిసి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కర్మచారి చైర్మన్ అఖిల్ తో కలిసి ఆయన మాట్లాడుతూ ఉపాది హామీ పథకాన్ని బలహీనపరిచే కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి,బూర్గుపల్లి సర్పంచ్ పద్మ బాలయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కలిముద్దీన్ అహ్మద్,దాస అంజన్న,కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం యాదవ్,డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మి,రాజ బహదూర్ రెడ్డి,పూజల గోపిక్రిష్ణ,ఎర్ర మహేందర్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్,వంశీ,అనిల్ రెడ్డి,రజని,సన తదితరులు పాల్గొన్నారు.



# జీవితంలో ఎంత ఎదిగినా అంతే ఒదిగి ఉండాలి

ఎదగగలుగుతామని మంత్రి అన్నారు. నేను వ్యవస్థను చదివాను కాబట్టే బీద, బడు గు,బలహీన వర్గాల అభ్యు న్నతి కోసం కృషి చేస్తున్నా నని తెలిపారు.ఈ ప్రాంత అభివృద్ధిలో నా భూమిక ఉండాలనే తలంపుతో మక్తల్ -నారాయణ పేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. నా ప్రాంతం గురించి చట్ట సభల్లో మాట్లాడి సాధించుకోవాలని అనుకునే వాడినని ఆ భగ వంతుడి దయ తో, మక్తల్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వా దంతో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఇప్పుడు ఆ అవకాశం వచ్చిందని మంత్రి ఆనందం వ్యక్తంచేశారు.ఎత్తిపోతల పథకంలో భూమి కోల్పోయి న భూ నిర్వాసితులకు ప్రభు త్వం ఎకరానికి 20 లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకుం దని గుర్తు చేశారు.ఈ ప్రాంతశీలో వ్యవసాయానికి ప్రతీ ఎకరాకు నీళ్ళిచ్చే బాధ్యత నేను తీసుకుంటా నని మంత్రి తెలియజేశా రు.గతంలో ఈ ప్రాంతం నుండి వలసలు పోయి బతికేవారని కానీ ఇప్పుడు ఇక్కడికే బ్రతకడానికి వలస లు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు భద్రాచలం ఐటీడీఏ కలెక్టర్ రాహుల్, నారాయణ పేట ఆర్‌డిఓ రాంచందర్, డీఈఓ గోవింద రాజులు, దామారగిద్ద సర్పంచ్ కనికి రెడ్డి,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా యూరియా అమ్మకం

రైతు ల క్షేమం కోసం వారికి ఎరువులు మందులు అందించేందుకు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారు మండల రైతులకు యూరియాను అందించేందుకు ముందుకు వచ్చారు. అయితే ప్రభుత్వం ప్రతి యూరియా బస్తాకు ఆన్లైన్ ఇతర లేబర్ చార్జీలను కలుపుకొని రూ.270 రైతుల వద్ద నుండి వసూలు చేస్తున్నారు. కానీ అందుకు భిన్నంగా పై సంస్థ నిర్వాహకులు ప్రతి బస్తాకు అదనంగా రూ. 30 మొత్తం 3 వందలు తీసుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వారి గోదాములో కాలం చెల్లిన మందులు అలాగే ఉంచడం ఆశ్చర్యానికి గురి చేసింది.

**సంఘంలో సభ్యత్వం ఉంటేనే యూరియా...**

ఆన్లైన్ విధానం ద్వారా రైతులు బుక్ చేసుకుంటేనే యూరియా అందుతుందని ప్రభుత్వం చెబుతుంటే ఇక్కడ మాత్రం మా ఎన్జీవో సంస్థలో రూ. 11 వందలు చెల్లించి సభ్యత్వం ఉంటేనే అట్టి రైతుకు యూరియా ఇస్తామని లేకుంటే ఇవ్వమని .. దిక్కున్న చోట చెప్పుకో అని బెదిరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. యూరియా కోసం ఆన్లైన్లో బుక్ చేసుకోవడం రైతులకు అవస్థలు పడటం, క్షణాల్లో ఆన్లైన్ బుకింగ్ అయిపోవడం, చాలామంది రైతులకు ఆన్లైన్లో బుక్ చేసుకోవడం రాకపోవడం ఇలా ఇబ్బందులు ఉంటే.. బుక్ చేసుకున్న రైతులకు మాత్రం ఎన్జీవో సంస్థ వారు భయపెడుతూ రైతులకు చుక్కలు చూపుతున్నారని విమర్శలు బలంగానే ఉన్నాయి. అలాగే మరికొంతమంది సంస్థలో ఉన్న డైరెక్టర్లు, నిర్వాహకులు కుమ్మక్కై యూరియా బస్తాలను బుక్ చేసుకున్న రైతులకు కోతల విధించి పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే ఆ సంస్థలో పనిచేసే అకౌంటెంట్ కూడా రైతులను బెదిరిస్తూ బుక్ చేసుకున్న కూడా రద్దు చేస్తానని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు అని రైతులు వాపోయారు.

రైతుల ఫిర్యాదు మేరకు మంగళవారం అమ్రాబాద్ మండల కేంద్రంలో ఉన్న రైతు ఉత్పత్తి దారుల కేంద్రం ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సీఈవో రమణి మీడియా వివరణ కోరగా.. నిర్లక్ష్యంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్ణయించిన ధరకు యూరియాని ఇవ్వకుండా అధికంగా 30 రూపాయలకు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించగా.. ఆ విషయం నాకు సంబంధం లేదు. డైరెక్టర్లు నిర్ణయించారని దానిని అమలు చేస్తున్నానని తెలిపారు. రైతులకు ఎన్ని బస్తాలు ఆన్లైన్ ద్వారా బుక్కు అయ్యాయో అన్ని బస్తాలు ఇవ్వడం లేదని ప్రశ్నించగా.. అవును ఒక రైతుకు ఎనిమిది బస్తాలు బుక్ చేసుకుంటే రెండు మూడు బస్తాలను ఇతరులకు అడ్జస్ట్మెంట్ చేస్తున్నామని తెలిపారు. ఒకవేళ రైతు నేను ఇవ్వలేను అన్ని బస్తాలు నాకే కావాలి అన్నప్పటికీ అలాంటి రైతులను బెదిరింపులకు గురి చేస్తున్నారని అడగగా సూటిగా సమాధానం చెప్పలేక ఎదురుదాడికి ప్రయత్నం చేశారు. ఏవో రమేష్ రెడ్డి వివరణ.. అమ్రాబాద్ మండల కేంద్రంలో గల రైతు ఉత్పత్తి కేంద్రం ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు ప్రతి బస్తాకు అదనంగా 30 రూపాయలు తీసుకుంటున్నారని, రైతులకు ఎన్ని బస్తాలు ఆన్లైన్లో బుక్ అవుతే అన్ని బస్తాలు ఇవ్వడం లేదని.. ఇది చట్టవిరుద్ధం కదా ఫోను ద్వారా జనం సాక్షి వివరణ కోరగా.. ఫర్టిలైజర్ యజమానులు యూరియా కొనుగోళ్లు ముందుకు రాకపోవడంతో.. పై ఎన్జీవో సంస్థ ముందస్తుగా కొనుగోలు చేస్తుందని వారికి ట్రాన్స్పోర్ట్ లో ఇతర ఖర్చులు ఉంటాయని తెలిపారు. బుక్ చేసుకున్న ప్రతి రైతుకు యూరియా బస్తాలు ఇవ్వాలని, కొందరికి సర్దుబాటు చేసే క్రమంలో అక్కడ ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆ విషయం నా దృష్టికి వచ్చిందన్నారు. కాలం చెల్లిన మందులను డిస్ప్లే లో ఉంచి అమ్ముతురని అడగగా అలాంటివి ఏమీ లేవని అలాంటివి ఏమైనా ఉంటే షాపులు తనిఖీ చేసి షోకాస్ నోటిసు ఇస్తామని ఆయన తెలిపారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



మఖ్తల్, మార్చి 10 (జనంసాక్షి)
భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలు మఖ్తల్ పట్టణంలోని జ్యోతిరావు పూలే చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.సి. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డ్ కౌన్సిలర్ నరసింహ, జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, మఖ్తల్ మండల అధ్యక్షులు కలాల్ రామన్ గౌడ్, నియోజకవర్గంలోని వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## మహిళా విద్యకై సావిత్రిబాయి పూలే పోరాటం





వనపర్తి బ్యూరో మార్చి 10 జనం సాక్షి
సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే మహిళా బాలిక విద్య కోసం సాగించిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయమని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ అన్నారు.మంగళవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగాచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిమ్న వర్గాల మహిళలు బాలికల విద్యకు నిషేధం ఉన్న కాలంలో మహారాష్ట్ర పూణేలో భర్త జ్యోతిరావు పూలే సహకారంతో 26 బాలికా పాఠశాలలను నడిపి విద్యాదానం చేశారన్నారు. దీనికి వ్యతిరేకంగా అగ్రవర్ణాలు దాడి చేసినా, అవమానించిన ఎదుర్కొని మహిళా విద్య కోసం పోరాడిన ఆమె చరిత్ర చిరకాలం గుర్తుండిపోతుందన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ, దళిత కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, సిపిఐ నేతలు లక్ష్మీనారాయణ, వంశీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## మార్గదర్శకురలు సావిత్రి భాయి పూలే

మునిపల్లి, మార్చు 10( జనం సాక్షి)
మహిళా విద్యను ప్రోత్సహిస్తూ మార్గదర్శకంగా సావిత్రిబాయి పూలే నిలిచిందని బుదేరా ఎస్వీఆర్ పాఠశాల, తాటిపల్లి యునైటెడ్ పాఠశాల కరస్పాండెంట్ తాటిపల్లి మల్లేశం పేర్కొన్నారు. మంగళవారం మునిపల్లి మండలంలోని తాటిపల్లి, బుదేరా పాఠశాలల్లో సావిత్రి భాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా తాటిపల్లి లోని యునైటెడ్ పాఠశాల లోని ఎస్వీఆర్ పాఠశాలల ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సావిత్రిబాయ్ పూలే భారతదేశంలో మహిళల విద్యకు పునాది వేసిందన్నారు. సావిత్రిబాయి పూలే భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కొనసాగిందని గుర్తు చేశారు.సమాజంలో సమానత్వం కోసం పోరాటం,కుల వివక్ష, అణగారిన వర్గాలపై జరిగే అన్యాయానికి వ్యతిరేకంగా పనిచేశారన్నారు అలాగే బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారం చిన్న పిల్లల పెళ్లిళ్లను ఆపడానికి ప్రయత్నించారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజ సంస్కరణలో సావిత్రిబాయి పూలే కీలక పాత్ర : ఎంఈఓ





అడ్డాకుల మార్చ్ 10, (జనం సాక్షి)
సావిత్రిబాయి పూలే కేవలం విద్యకే పరిమితం కాకుండా సమాజ సంస్కరణలో కూడా కీలక పాత్ర పోషించారు. బాల్య వివాహం, అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలపై ఆమె పోరాడారని. అనాథలకు ఆశ్రయం కల్పించి, మహిళలకు గౌరవప్రదమైన జీవితం ఇవ్వడానికి కృషి చేశారని మండల విద్యాధికారి ప్రకాష్ అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం అడ్డాకుల మండల వనరుల కార్యాలయంలో ఎం ఈ ఓ ప్రకాష్, కాంప్లెక్స్ ఉపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

హత్నూర, మార్చి 10 (జనం సాక్షి)
మండలంలోని సికింద్లాపూర్ గ్రామ శివారులో 33కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి కావలసిన స్థలాన్ని మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించారు.కార్యక్రమంలో సర్పంచి సురేఖ,విద్యుత్ శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ కామేష్ కుమార్, సూపరింటెండింగ్ ఇంజినీర్ శ్రీనాథ్, డి.ఈ శ్రీనివాస్, ఎడిఈ శ్రీనివాస్,ఎఈ రాఘవ,ఉప సర్పంచి నర్సాగౌడ్, మాజీ సర్పంచులు గోవర్ధన్ రెడ్డి,శ్రీకాంత్,మాణిక్ రెడ్డి, మాజీ ఉపసర్పంచి యాదగిరి, రవీందర్ వీరెందర్ తదితరులు ఉన్నారు.



# అభిమానాన్ని చురగొన్న గొప్ప నాయకుడు ప్రసాద్

**హైకోర్టు న్యాయవాది, ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్**

శివ్వంపేట మార్చి 10 జనంసాక్షి :
దివంగత ప్రజానేత ప్రసాద్ చిన్న వయసులోనే ఈ ప్రాంత ప్రజల ఆదరా అభిమానాలను చురగొన్న గొప్ప నాయకుడు అనీ ప్రసాద్ కు ఈ ప్రాంత ప్రజలకు ఎప్పటికి విడదీయని సంబంధం ఉందని ప్రముఖ హైకోర్టు న్యాయవాది, ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం దివంగత ప్రజా నాయకుడు ప్రసాద్ 22వ వర్ధంతినీ పురస్కరించుకొని గూడూరు గ్రామంలో ప్రసాద్ సమాధి, విగ్రహం వద్ద నాయకులు, కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి, పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శివకుమార్ గౌడ్ మాట్లాడారు. అంతకుముందు శివకుమార్ గౌడ్ పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు, చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు, పండ్లు అందజేశారు. అక్కడి నుంచి మగ్దుంపూర్ గ్రామ శివారులోని బేతాని అనాధ ఆశ్రమంలో పిల్లలకు పండ్లు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. సర్పంచ్ బ్యాగరి నర్సయ్య, మాజీ సర్పంచ్ స్వరాజ్ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు జిన్నారం సూర్య కుమార్ గౌడ్, రాజం భిక్షపతి యాదవ్, న్యాయవాది శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు ఉన్నారు.



# మహీంద్రా కర్మాగారం సౌజన్యంతో సౌకర్యాల ఏర్పాటు

## రూ:17 లక్షలతో హద్నూర్ పాఠశాల అభ్యున్నతికి చేయూత



**న్యాల్ కల్, మార్చ్ 10, (జనంసాక్షి) :** జహీరాబాద్ పట్టణ సమీపంలోని మహీంద్రా అండ్ మహీంద్రా కర్మాగారం యాజమాన్యం వారి సౌజన్యంతో న్యాల్ కల్ మండలం, హద్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ:17 లక్షలను వెచ్చించి పలు సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు, వంటశాల గది, తదితర సౌకర్యాలను గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి మారుతీ రాథోడ్ తో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి మహీంద్రా కర్మాగారం నిరంతరం కృషి చేయనున్నట్లు మహీంద్రా అండ్ మహీంద్రా జనరల్ మేనేజర్ అనిల్ కుమార్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాజ్ కుమార్, పాఠశాల సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభ్యం



**పాపన్నపేట, మార్చి 10 (జనంసాక్షి) :** ఓ మహిళ మృతదేహం ఏడుపాయల ప్రాంతంలో లభ్యమైంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ మంగళవారం తెలిపిన వివరాలు ఈ విధంగా .. కొడుపాక గ్రామానికి చెందిన బ్యాగరి సులోచన (35) కొన్నేళ్ల క్రితం భర్త మృతి చెందడంతో అప్పటి నుంచి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. మెదక్ లో కూలీ పనులకు వెళ్తూ జీవిస్తుంది.కాగా సోమవారం ఉదయం ఇంట్లో నుంచి కూలీ పనుల కోసం వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.దీంతో ఇంటి వద్ద ఉన్న కుమారుడు రాజేష్ బంధువులకు సమాచారం అందించాడు.చుట్టూ పక్కల వెతికారు.ఆచూకీ లభించలేదు.మంగళవారం ఉదయం అటుగా వెళ్లిన స్థానికులు ఏడుపాయల సమీపం లోని చెలిమకుంట వద్ద అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతదేహన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి ముఖంపై కర్రతో దాడి చేసిన బలమైన గాయాలు ఉండడంతో ఎవరో గుర్తు తెలియని దుండగులు హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు. మృతురాలి సోదరుడు దేవయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.




# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దివ్య

**నర్సాపూర్ (జనంసాక్షి) :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దివ్య అన్నారు. 99 వ రోజు ప్రజ పాలన ప్రగతి ప్రణాలికలో బాగంగా మెదక్ జిల్లాలోని సి ఎస్ ఐ కాలెజ్ ఎడుయుకేషన్ బి.ఎడ్ విద్యార్థులు నర్సాపూర్ సమిపంలోని ఫారెస్ట్ అర్బన్ పార్కుకు నెషనల్ పర్యావరణ విద్య కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. మంగళవారం ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దివ్య పర్యావరణ పరిరక్షణ అటవీ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు సూచించారు విద్యార్థులతో వారు పాల్గొని అర్బన్ పార్క్ పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం జరిగిందిని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిద్ధి రామ్ సింగ్, ఎఫ్ఎస్ఓ సాయి రామ్, కరీముద్దీన్, శ్రీధర్, రాజమణి, ఎఫ్‌బీఓలు గోపాల్ రెడ్డి, అర్బన్ పార్క్ బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం గ్రామపంచాయతీలో ముదిరిన నిధుల పంచాయితీ!

- మొదటి విడత నిధులు పంచాయతీ కార్యదర్శి ? ఖాతాలోకి?
- మాజీ సర్పంచ్ బిల్లులు చెల్లించకపోవడంతో నిధుల డ్రాకు ఉప సర్పంచ్ మోకాలడ్డు
- మూడు రోజులుగా గ్రామంలో నిలిచిపోయిన నీటి సరఫరా.. పారిశుద్ధ్య పనులు



**కొల్చారం, మార్చి 10 (జనంసాక్షి) :** కొల్చారం గ్రామపంచాయతీ లో ముదిరిన నిధుల పంచాయితీ.. గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిసిన వెంటనే కేంద్రం నుంచి వచ్చిన నిధుల నుంచి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వకుండానే పంచాయతీ కార్యదర్శి నిధుల మొత్తాన్ని తనకు సంబంధించిన ఖాతాలకు... పెట్రోల్ బంక్ ఖాతాలకు మళ్లించినట్లు సమాచారం. గ్రామపంచాయతీకి రెండో విడతగా కేంద్రం నుంచి మరో 10 లక్షలపైన నిధులు విడుదలయ్యాయి. గత ఎన్నికలకు ముందు గ్రామ పంచాయతీలో చేపట్టిన పనులకు మాజీ సర్పంచ్ కు ఎంబి రికార్డుల ప్రకారం బిల్లులు చెల్లించాలని జిల్లా పంచాయతీ అధికారి సర్క్యులర్ నెంబర్: 224/2026/ఏ11-పి టి ఎస్, తేదీ:4-03-2026 ద్వారా సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు, మల్టీ పర్పస్ వర్కర్లకు పాత రెండు నెలల బకాయిలతో పాటు డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి మాసాలకు సంబంధించి రూ.5 లక్షల పైన చెల్లించడంతోపాటు మిగతా మాజీ సర్పంచ్ కు చెల్లించాలని ఉప సర్పంచ్ కోరంపల్లి రాణి గోపి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. అందుకు ఆయన సుముఖంగా లేకుండా, పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడానికి ఉపసర్పంచ్ సంతకం చేయడం లేదు.పని బందు చేయాలని సూచించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా నీటి సరఫరా చేసే బోరు బావులకు సంబంధించిన ఫీజులను గ్రామపంచాయతీ వర్కర్లు తీసుకెళ్లడంతో నీటి సరఫరా కూడా నిలిచిపోయింది. దీంతో ఉప సర్పంచ్ కోరంపల్లి రాణి గోపి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పంచాయతీ అధికారిని కలిసి సమస్యను విన్నవించారు. కొల్చారం గ్రామంలో నిలిచిపోయిన నీటి సరఫరా విషయంలో మంగళవారం ఉదయం కొల్చారం ఉపసర్పంచ్ కోరంపల్లి రాణి గోపి ఆధ్వర్యంలో వార్డు సభ్యులు స్వయంగా నల్లాలు విప్పి నీటి సరఫరాను పునరుద్ధరించారు.



# చిరుధాన్యాల సాగుపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన

**న్యాల్‌కల్, మార్చి 10, (జనంసాక్షి) :** జాతీయ ఆహార భద్రతా పథకం ద్వారా అమలవుతున్న రాయితీలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని, చిరుధాన్యాలను సాగు చేసుకుని మెరుగైన దిగుబడి సాధించాలని వ్యవసాయ శాస్త్రవేత్త విజయలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి అవినాష్ వర్మలు రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని చాల్కి గ్రామంలో ఓ రైతు సాగుచేసిన చిరుధాన్యాల పంటలను పరిశీలించారు. పంట మార్పిడి వల్ల భూసారం పెరిగి రైతుకు ఎంతో మేలు సమకరణం ఉందని గ్రామ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి రైతులకు సూచించారు. ఈ మేరకు వ్యవసాయ అధికారులు పప్పు ధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓలు సాయి కిరణ్ రెడ్డి, నాగేష్, రైతులు రాజప్ప, రాజేష్, మున్ను పటేల్, చంద్రశేఖర్, రియాజ్, అంజన్న, దత్తు, అఖిల్, రమేష్, బాబు, ఇర్ఫాన్, ఓం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణంలో మొబైల్ షాప్‌లో చోరీ

## 40 వేల విలువచేసే ఫోన్లు అపహరణ



**చేర్యాల (జనంసాక్షి) మార్చి 10 :** చేర్యాల పట్టణంలోని గాంధీ సెంటర్ సమీపంలో ఉన్న భాస్కర్ మొబైల్ షాపు లో చోరీ జరిగింది. చేర్యాల ఎస్ఐ అపూర్వరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన బింగి భాస్కర్ మొబైల్ షాప్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజువారి మాదిరి లాగే సోమవారం రాత్రి షాప్ మూసి వేసి వెళ్ళాడు. మంగళవారం ఉదయం షాప్ కు వెళ్లి చూసేసరికి పైకప్పు రేకు కట్ చేసి ఉంది. అందులో ఉన్న రూ. 40,400 విలువచేసే నాలుగు మొబైల్ లను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చేర్యాల ఎస్సై అపూర్వరెడ్డి తెలిపారు.

# పరిశుభ్రత పాటించాలి



**నర్సాపూర్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మాచునూరి లక్ష్మీ రాజు యాదవ్ గారి ఆధ్వర్యంలో 05వ రోజు మంగళవారం ప్రజా ప్రదేశాలలో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది మెదక్ రోడ్డులోని ఓపెన్ ప్లేస్ హైదరాబాద్- నర్సాపూర్ రోడ్డు జంక్షన్ వద్ద ఓపెన్ ప్లేస్ ను శుభ్రం చేయడం జరిగింది. అనంతరం కాలువలోకి చెత్త వెళ్లకుండా స్క్రీన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండ శ్రీరామ్ చరణ్ రెడ్డి , సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ , వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# న్యాల్‌కల్ శ్రీశక్తి భవన్‌లో మహిళలకు ఘన సన్మానం



**న్యాల్‌కల్, మార్చ్ 10 (జనం సాక్షి) :** ప్రపంచ మహిళ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం న్యాల్ కల్ లోని మహిళా శ్రీ శక్తి భవనంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ ప్రభువులు, ఇంచార్జ్ ఎంపీడీఓ, ఏపీఎం ధనరాజ్ గిరి, తదితరులు హాజరై మహిళలకు సత్కరించారు. కార్యక్రమంలో మండల, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, సిబ్బంది సుధారాణి, మోహన్, కుండలిక్, కిష్టన్న, రాజు, యాదప్ప, విట్టల్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



## శిశు సంక్షేమాధికారులతో అమీరాబాద్ సర్పంచ్ సమీక్ష

**న్యాల్ కల్, మార్చు 10, (జనం సాక్షి)** : మండలంలోని అమీరాబాద్ గ్రామ శిశు సంక్షేమాధికారులతో స్థానిక సర్పంచ్ విజయ వైద్యనాథ్ సమీక్ష నిర్వహించారు. మంగళవారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో రత్నాపూర్ ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి రాణమ్మ, ఏఎన్ఎం గైబమ్మ, ఆశ కార్యకర్త అరుణ, తదితర గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులతో సమావేశమై గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న ఆరోగ్య సేవలు, పలు సేవలపై సమీక్ష నిర్వహించారు. పౌష్టికాహారం అందేలా దృష్టి సారించాలని సూచించారు.

## ఏడుపాయలకు వెళ్లి .. పాపన్నపేటకు వస్తూ



**పాపన్నపేట, మార్చి 10 (జనంసాక్షి)** : ఏడుపాయలకు వెళ్లి పాపన్నపేట కు వస్తూ వాహన ప్రమాదంలో ఒకరు మృతి చెందిన విషాద సంఘటన పాపన్నపేట గ్రామ శివారులో మంగళవారం వెలుగు చూసింది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు .. మంగళవారం ఉదయం పాపన్నపేట గ్రామానికి చెందిన ఆరే కటికే మోహన్ (53) ఏడుపాయల వద్ద మటన్ కటింగ్ చేయడానికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తుండగా పాపన్నపేట శివారు లోకి రాగానే ప్రభుత్వ ఆసుపత్రి సమీపన,మాల గుట్ట వద్ద ఆటో అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న మోహన్ కు కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య రాజమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# ప్రతి విద్యార్థి కలలు కనండి

### సాకారం కోసం సాధన చేయండి : రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ అధ్యక్షుడు కళ్యాణ చక్రవర్తి

**న్యాల్ కల్, మార్చ్ 10, (జనం సాక్షి)** : దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత తలచుకుంటే ఎంతటి క్లిష్ట సమస్యనైనా సాధిస్తారని, ప్రతి విద్యార్థి ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని కలలు కనండి అని, కలల సాధన కోసం సాధన చేయండి అని రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ (హైదరాబాద్) అధ్యక్షుడు కళ్యాణ చక్రవర్తి విద్యార్థులు, యువతకు మార్గదర్శనం చేశారు. మంగళవారం న్యాల్ కల్ మండలం, చీకూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ:1.50 లక్షల వ్యయం, రోటరీ క్లబ్ సౌజన్యంతో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల సౌకర్యార్థం అలుమరాలు, కుర్చీలు, ఫ్యాన్లు, సౌండ్, తదితర పరికరాలను ఏర్పాటు చేశారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను అందజేశారు. ఈ విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతిలో 560 మార్కులు సాధించే ప్రతి విద్యార్థికి రూ:5000 మేర ఆర్థిక సాయం అందజేయనున్నట్లు కళ్యాణ చక్రవర్తి స్పష్టం చేశారు. రోటరీ క్లబ్ ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, స్థానికులు పాఠశాల ఆవరణలో పలు మొక్కలు నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేష్మా బేగం అధ్యక్షతన కార్యక్రమం కొనసాగింది. పాఠశాల అభ్యున్నతికి గత



కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి సేవ నిరతితో పలు కార్యక్రమాలు చేపట్టడం పట్ల గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. విద్య, ఆరోగ్యం, తదితర సంస్థలపై రోటరీ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు కొనియాడారు. పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థుల స్వాగత నృత్యం, స్పీచ్ ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రోటరీ క్లబ్ ప్రతినిధులు చక్రవర్తి రెడ్డి, బాలకోటి రెడ్డి, లక్ష్మిరెడ్డి, అధికార, విపక్ష పార్టీకి చెందిన శ్రేణులు బాలాజీ, వైద్యనాథ్, జనార్దన్ రెడ్డి, అడవి రెడ్డి రామకృష్ణారెడ్డి, మల్లికార్జున్, పాఠశాల సిబ్బంది హంస, స్వరూప, రాజేశ్వరి, నీల కంఠయ్య స్వామి, తదితరులు పాల్గొన్నారు.






## చెత్త డంపు యార్డ్‌ను తరలించాలి



**అమీన్పూర్, మార్చి 7 (జనంసాక్షి)** : అమీన్పూర్ ప్రజలకు ఇబ్బందికరంగా మారిన చెత్త డంప్ యాడ్ ను తరలించి సమస్యను పరిష్కరించాలని అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ను కలిసి సమస్యను వివరించి వినతి పత్రం సమర్పించారు. చెత్త డంప్ యార్డ్ కారణంగా స్థానిక కాలనీలో తీవ్రమైన దుర్వాసనలు వస్తున్నాయన్నారు. దాంతో ఆయా కాలనీలో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడీ బిల్డర్స్ ప్రతినిధి రమేష్, టైలర్స్ కాలనీ ప్రతినిధి అరుణ్ తదితరులు ఉన్నారు.

# రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి టౌన్ మార్చి 10 (జనం సాక్షి)** : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు అంజాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీష్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరయ్యారు. ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులతో కలిసి వారు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ఈ నెలలో ముస్లింలు చేసే ప్రార్థనలు, ఉపవాసాలు సమాజంలో శాంతి, సౌహార్దతకు మార్గం చూపుతాయని అన్నారు. ప్రపంచంలో కొన్ని గల్ఫ్ దేశాల్లో జరుగుతున్న యుద్ధ పరిస్థితులు ఎంతో ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. యుద్ధ ప్రభావంతో నిరపరాధ చిన్న పిల్లలు, సామాన్య ప్రజలు పడుతున్న కష్టాలను చూస్తే బాధ కలుగుతుందని తెలిపారు. త్వరలోనే ఈ యుద్ధ పరిస్థితులు ముగిసి ప్రపంచంలో శాంతి నెలకొనాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని చెప్పారు. అదే సమయంలో దేశంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలపై భారం పెడుతున్నాయని హరీష్ రావు అన్నారు. ముఖ్యంగా రంజాన్ మాసంలో గ్యాస్ సిలిండర్ , ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం ముస్లిం సోదరులపై ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ముస్లిం సమాజానికి ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం నెరవేర్చడం లేదని ఆయన విమర్శించారు. ఇమామ్‌లు, మౌజన్‌లకు ఇవ్వాల్సిన నెలసరి బత్యం కూడా సరిగా అందించడం లేదని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింలకు 5 వేల రూపాయల సహాయం అందించగా, కాంగ్రెస్ ప్రభుత్వం 10 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, కాసాల బుచ్చిరెడ్డి, ముక్కీమ్, మాజీ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు రాజేందర్, సాబెర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తొగర్‌పల్లిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కొండాపూర్ (జనంసాక్షి)** : మండల పరిధిలోని తొగర్ పల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం గ్రామ సర్పంచ్ దివ్యవాణి ప్రశాంత్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నరసమ్మ ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గం సమక్షంలో గ్రామంలో ఆయా శాఖలలో విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళలను పంచాయతీలో సన్మాన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిని ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ దివ్యవాణి ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ. మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజాభివృద్ధికి కీలకమైన పాత్రలు పోషిస్తున్నారని నేటి సమాజంలో మహిళలు విద్యా, వ్యాపారం, వైద్యం, రాజకీయాలు, వంటి అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని మహిళలకు సమాన హక్కులు. అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని గ్రామ ప్రథమ పౌరురాలు దివ్యవాణి,అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తోటి మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

**అంతరాష్ట్రాల నుండి కొనుగోలు చేస్తున్న గంజాయి ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు.. కొల్లాపూర్‌లో కేసు నమోదు చేసి ఏడుగురిని రిమాండ్ చేశారు. ఈ మేరకు నాగర్‌కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.**

**పెంట్లవెల్లి (జనంసాక్షి) :**



# ప్రజల భద్రత మరింత బలోపేతం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు

## జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు



**కొల్చారం, మార్చ్ 10, జనంసాక్షి :** ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం మరియు ప్రాంతంలో భద్రతా చర్యలను పెంపొందించేందుకు భాగంగా కుల్చారం మండలంలోని యడుపాయల టీ జంక్షన్ నుండి 2వ బ్రిడ్జ్ వరకు మొత్తం 32 కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ సీసీ కెమెరాల ద్వారా వాహనాల మరియు ప్రజల రాకపోకలను నిరంతరం పర్యవేక్షించడం, అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాలను గుర్తించడం,నేరాలను నిరోధించడం, గుర్తించడం, చట్టం-సువ్యవస్థను కాపాడడం పోలీసులకు మరింత సులభమవుతుంది. అలాగే ఈ సీసీ కెమెరాలు నేరాల దర్యాప్తు మరియు విచారణలో పోలీసులకు ఎంతో సహాయపడతాయని తెలిపారు. ప్రజల భద్రత మరింత మెరుగుపడుతుంది. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి శాంతి భద్రతలను కాపాడటంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు

# కడుపునొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య



**లింగాల (జనంసాక్షి) :** లింగాల మండలం కొమటికుంట గ్రామానికి చెందిన దొండ లక్ష్మమ్మ (55) అనే మహిళ కడుపునొప్పి భరించలేక పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం, లక్ష్మమ్మ గత ఆరు నెలలుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నది. ఈ క్రమంలో ఈ నెల 6వ తేదీ ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో నొప్పి భరించలేక ఇంట్లో ఉన్న పురుగుమందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు, ఈమెకు భర్త ఆనంద్ , ఇద్దరు కుమారులు ,ఒక్క కుమార్తె ఉన్నారు. ఈ ఘటనపై లింగాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# పాఠశాలకు పోర్టబుల్ ఆమ్లిఫైర్ స్పీకర్ బహుకరణ



**బెజ్జంకి, మార్చ్10 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని గుగ్గిళ్ళ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ కూ మంగళవారం కేడిక నాగరాణి బాల్రెడ్డి దంపతులు పిల్లల సౌకర్యార్థం ఫోర్ టేబుల్ ఆమ్లిఫైర్ స్పీకర్ బాక్స్ ను బహుమతిగా ప్రధానోపాధ్యాయులకూ అందించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు కేడిక నాగరాణి బాల్రెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాక్టర్ చోరీ.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**మిడ్జిల్, మార్చి 10 (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెంధిన గుల్ల రాములు తండ్రి. జంగయ్య, డాక్టర్ను దొంగిలించారు అని పోలీస్ స్టేషన్ లోఫిర్యాదు చేశారు. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు వివరాల ప్రకారం. తన వ్యవసాయ అవసరాల నిమిత్తం 2019 లో ఒక ట్రాక్టర్ అశీ. ూ 06 ఖజ 9146 మరియు ట్రాలీ ూ 06 ఖజ 9147 నీ కొనుగోలు చేశాడు. రోజు మాదిరిగానే తన వ్యవసాయ పనులు ముగిసాక సోమవారం సాయంత్రం అంధజ 05: 30 గంటలకి తన ట్రాక్టర్ ని పొలం వద్దనే పెట్టి ఇంటికి వెళ్ళడు. తిరిగి మంగళవారం తెల్లవారు జామున వెళ్ళి చూడగా ట్రాక్టర్. ట్రాలీ. కనిపించలేదు.చుట్టుపక్కల వెతికినా ఎటువంటి సమాచారం లేకపోవడం తో స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. గుల్ల రాములు పిర్యాదు మేరకి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు. తెలిపారు.




# రమజాన్ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు రమజాన్ గిఫ్ట్స్ పంపిణీ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని ఓల్డ్ డైరీ ఫారం ప్రాంతంలో ముస్లిం కుటుంబాలకు రమజాన్ ఉపహారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు ఆహార సరుకులు, పండ్లు తదితర అవసరమైన వస్తువులను అందజేశారు. రమజాన్ మాసం త్యాగం, సేవా భావం, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి అండగా నిలవడం సామాజిక బాధ్యత అని పేర్కొంటూ, పండుగల సందర్భాల్లో అవసరమైన వారికి సహాయం అందించడం ద్వారా సామరస్యాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రాంతీయ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలకు సైబర్ నేరాల మీద అవగాహన



**నాగర్ కర్నూల్, మార్చి 10 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ ప్రభుత్వ కళాశాల యందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా మంగళవారం నాడు మహిళలు ఎదుర్కొంటున్న సైబర్ సమస్యల మీద అవగాహన నిర్వహించడం జరిగింది. ఇట్టి సదస్సులో సైబర్ బుల్లి యంగ్, సైబర్ స్టాకింగ్, ఇంపర్సునేషన్, హనీ ట్రాప్, మరియు సీసామ్ కేసుల మీద అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి సదస్సులో సైబర్ క్రైమ్ సెల్ నుండి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమాదేవి అలాగే కానిస్టేబుల్ రవికుమార్, మరియు షీ టీం నుండి రజిత సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అలాగే కళాశాల ప్రిన్సిపల్ గీతాంజలి పాల్గొనడం జరిగింది.

# నాగర్‌కర్నూల్‌లో 13న మెగా జాబ్ మేళా



**నాగర్ కర్నూల్, మార్చి 10 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈనెల 13న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్‌లో గల ఆర్ట్స్ కళాశాలలో రెండు కళాశాలల ఆధ్వర్యంలో ఈజాబ్ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.దాదాపు 10 కంపెనీలు ఈ మెగా జాబ్మేళాలోపాల్గొననున్నాయని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన వారు అలాగే ప్రస్తుతం ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని చెప్పారు. ఆసక్తి గల నిరుద్యోగ అభ్యర్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సమక్షంలో మెగా జాబ్ మేళాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. మరిన్ని వివరాలకు 89857 47301 జేకేసి ఇంచార్జి రామకృష్ణ ను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సమన్వయకర్త అంజయ్య, కళాశాల అధ్యాపకులు ప్రసాద్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# 13న గో వృషభ కళ్యాణం : జగన్మోహన్ కులకర్ణి



**నాగర్‌కర్నూల్, మార్చి 10 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ మునిసిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో ఈనెల 13న అనంత శ్రీ గోశాల ట్రస్టు సభ్యులు జగన్మోహన్ కులకర్ణి వివరించారు మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉదయం 11 గంటలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి దంపతులచే గో వృషభ కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గో వృషభ కళ్యాణం అనంతరం రైతులకు గోదానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మున్సిపల్ చైర్మన్ తీగల సునింద్ర కుమార్, వైస్ చైర్మన్ బాదం రమేష్, స్థానిక కౌన్సిలర్ అర్జునయ్య హాజరవుతున్నట్లు తెలిపారు. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య నిర్వహించే కార్యక్రమానికి గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఆకర్షణతో మొదలై.. జీవితాన్ని అంతమొందించే స్మోకింగ్




ఈరోజుల్లో చాలా మంది యువతలో, కొంతమంది పెద్దల్లో కూడా స్మోకింగ్ ఒక ఫ్యాషన్ లా మారుతోంది. మొదట అది కేవలం సరదాగా, స్నేహితుల ఒత్తిడితో లేదా ఆసక్తితో ప్రారంభమవుతుంది. కానీ క్రమంగా అది అలవాటుగా మారి చివరకు బానిసత్వానికి దారితీస్తుంది. స్మోకింగ్ కేవలం ఒక వ్యక్తి ఆరోగ్యాన్నే కాదు, అతని కుటుంబాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. స్మోకింగ్ చేసేవాటిలో నికోటిన్ అనే పదార్థం మనిషిని త్వరగా బానిసగా మార్చుతుంది. ఒకసారి అలవాటు పడితే దానిని వదిలేయడం చాలా మందికి కష్టంగా మారుతుంది. స్మోకింగ్ వల్ల శరీరంలోని ముఖ్యమైన అవయవాలు నెమ్మదిగా దెబ్బతింటాయి. ఊపిరితిత్తుల సమస్యలు, గుండె జబ్బులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం, శరీర శక్తి తగ్గిపోవడం ఇవే కాకుండా, పక్కన ఉన్నవారికి కూడా స్మోకింగ్ వల్ల హాని కలుగుతుంది. దీనిని పాసివ్ స్మోకింగ్ అంటారు. అంటే పొగ త్రాగని వ్యక్తులు కూడా ఆ పొగను పీల్చుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవచ్చు, స్మోకింగ్ ప్రభావం కుటుంబంపైన పడుతుంది. స్మోకింగ్ చేసే వ్యక్తి తన ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, తన కుటుంబాన్ని కూడా బాధలకు గురి చేస్తాడు. అనారోగ్యం కారణంగా కుటుంబ సభ్యులు మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. చిన్న పిల్లలు కూడా ఆ ప్రభావానికి గురవుతారు. చివరికి కుటుంబంలో ఆందోళన, కష్టాలు, నష్టాలు పెరుగుతాయి. స్మోకింగ్ ప్రారంభం కాకముందే దానిని నివారించడం అత్యంత మంచిది. స్నేహితుల ఒత్తిడికి లోబడకండి, అలాంటి స్నేహితుల సావాసానికి దూరంగా ఉండండి, స్మోకింగ్ వల్ల కలిగే నష్టాలను తెలుసుకోండి, ఆరోగ్యకరమైన అలవాట్లను పెంచుకోండి, క్రీడలు, వ్యాయామం, పుస్తకాలు వంటి మంచి పనుల్లో సమయం గడపండి జీవిత లక్ష్యాలపై దృష్టి పెట్టండి. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది అనే విషయాన్ని ఎప్పటికీ గుర్తుంచుకోవాలి. స్మోకింగ్ కు అలవాటు పడినవారు కొన్ని పద్ధతులు పట్టుదలతో అవలంబిస్తే ఖచ్చితంగా మారుతారు. ముందుగా మీకు మీరుగా "నేను స్మోకింగ్ మానేయాలి" అనే గట్టి నిర్ణయం తీసుకోవాలి. ఒకేసారి మానేయలేనివాళ్ళు రోజు రోజుకు క్రమం తప్పకుండా స్మోకింగ్ ను తగ్గిస్తూ పూర్తిగా మానేయవచు. స్మోకింగ్ చేయాలనిపించినప్పుడు వ్యాయామం చేయడం, నీరు త్రాగడం, ఏదైనా ఆహారం తినడం, ఇతర పనుల్లో దృష్టి పెట్టాలి. కొన్ని అలవాట్లు సావాసదోషం వలన కూడా అలవాటు అవుతాయి. స్మోకింగ్ చేయని స్నేహితులతో ఎక్కువగా గడిపితే అలవాటు తగ్గుతుంది. మొహమాటం పడకుండా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, మద్దతు తీసుకోండి. అవసరమైతే వైద్యుల సహాయం తీసుకోవాలి. చిన్న చిట్కాలు మిమ్మల్ని మార్చేస్తాయి. స్మోకింగ్ చేసే ప్రదేశాలకు దూరంగా ఉండండి ఒత్తిడి పెరిగినప్పుడు స్మోకింగ్ వైపు వెళ్ళకుండా జాగ్రత్తపడండి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోండి, ప్రతి చిన్న విజయాన్ని కూడా గుర్తించి మిమ్మల్ని, మీరు ప్రోత్సహించుకోండి. జీవితానికి చెడు అనిపించే అన్ని దురలవాట్లకు దూరంగా ఉండండి.



**డాక్టర్ వై.సంజీవ కుమార్,**
**ఫౌండర్ ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్,**
**9393613555, 9493613555**